# అష్ట నాగపూజ

రచన :

జ్యోతిషాగమ వాస్తు పండిట్
**యమ్.సత్యనారాయణ సిద్ధాన్తి**
తెనాలి.



ప్రకాశకులు : ☎ 246 2565

**మోహన్ పబ్లికేషన్స్**

అజంతా హోటల్ ఎదురుగా
**కోటగుమ్మం, రాజమండ్రి -1**

కాపీరైట్ 2012 వెల : 50-00

# అష్టనాగ పూజ

రచన :
**యమ్. సత్యనారాయణ సిద్ధాన్తి**
జ్యోతిషాగమ వాస్తు పండిట్
శ్రీ విద్యా జ్యోతిష కేంద్రమ్,
H.No. **1-35-39**, మల్లాదివారి వీధి.
నాజర్‌పేట, తెనాలి-**522 201**

సర్వ హక్కులు ప్రకాశకులవి

ప్రకాశకులు :
**మోహన్ పబ్లికేషన్స్**
**అజంతా హోటల్ ఎదురుగా, కోటగుమ్మం,**
**రాజమండ్రి - 533 101.**

## విషయ సూచిక

| విషయము : | పుట |
| --- | --- |
| మా మాట | 4 |
| నాగుల సంక్షిప్త చరిత్ర | 5 |
| నాగ జాతికి మూల పురుషులు | 7 |
| నాగ (సర్ప) దోషము | 8 |
| స్త్రీలు-వంధ్యా దోషములు | 10 |
| నాగదేవత సుబ్రహ్మణ్యుడుకాదు | 13 |
| నాగ దేవతా స్వరూపము | 14 |
| నాగ పూజా క్రమము | 15 |
| పీఠ పూజ | 22 |
| ప్రతిమ, కలశ ఆవాహనము | 24 |
| పురుష సూక్తమ్ | 26 |
| నాగ ప్రతిమ ఆవాహనము | 29 |
| ప్రాణ ప్రతిష్ఠ | 30 |
| షోడశోపచార పూజ | 32 |
| అంగ పూజ | 42 |
| అష్టోత్తర శత నామ పూజ | 43 |
| మంత్ర పుష్పము | 48 |
| వల్మీక (పుట్ట) పూజ | 52 |
| సర్ప సూక్తము | 54 |
| జాతకమునందు సర్ప గండము | 57 |
| కాల సర్ప దోషములు | 57 |
| సర్ప (రాహు-కేతు) గ్రహములు జాతక ఫలితములు | 59 |
| సర్ప గ్రహములు జన్మ లగ్న స్థాన ఫలితములు | 59 |
| సర్ప గ్రహములు-ద్వితీయ స్థాన ఫలితములు | 60 |
| సర్ప గ్రహములు-తృతీయ స్థాన ఫలితములు | 60 |
| సర్ప గ్రహములు-చతుర్థ స్థాన ఫలితములు | 61 |
| సర్ప గ్రహములు-పంచమి స్థాన ఫలితములు | 62 |
| సర్ప గ్రహములు-షష్ఠమి భావ స్థాన ఫలితములు | 64 |
| సర్ప గ్రహములు సప్తమి స్థాన ఫలితములు | 65 |
| సర్ప గ్రహములు-అష్టమి స్థాన ఫలితములు | 67 |
| సర్ప గ్రహములు-నవమ స్థాన ఫలితములు | 70 |
| సర్ప గ్రహములు దశమ స్థాన ఫలితములు | 70 |
| సర్ప గ్రహములు-ఏకాదశ స్థాన ఫలితములు | 71 |
| సర్ప గ్రహములు-ద్వాదశ స్థాన ఫలితములు | 72 |
| సర్ప గ్రహములు-రాజ యోగములు | 73 |
| సర్ప గ్రహములు-స్త్రీలకు ఫలితములు | 75 |
| సర్ప గ్రహములు-బాలరిష్టములు ఆయుర్దాయ దోషములు | 76 |
| సర్ప గ్రహములు-ఉచ్ఛ-నీచాది పలు విషయములు | 77 |
| సర్ప గ్రహములు-ఇతర జాతక యోగ ఫలితములు | 77 |

## మా మాట

పాఠక మహాశయులకు- వందనములు!

ఇంత వరకు... మేము ప్రచురించిన గ్రంథములను- పరామర్శించిన మా ప్రియతము లైన పాఠకులు ఈ "అష్ట నాగ పూజ" యను గ్రంథమును కూడ... "చక్కగ సద్వినియోగము చేసికో గలరు" యని మా యొక్క ప్రగాఢ విశ్వాసము; నమ్మిక!!

ఈ 'అష్ట నాగ పూజ' గ్రంథమును- ఎంతో విపులముగ... అందరికీ అర్థమగు భాష లోను, సులభ శైలి లోను వ్రాసి; తెలుగు వారికి అందించు మహద్భాగ్యమును మాకు అందించిన శతాధిక గ్రంథ కర్త- 'జ్యోతిష్యాగమ వాస్తు పండిట్ ప్రవక్త' M. సత్యనారాయణ సిద్ధాంతి గారికి మా ధన్య వాదములు!

ప్రస్తుతము మన ఆంధ్ర దేశములో... 'నాగ పూజా విధానము'నకు సంబంధించిన గ్రంథములు దాదాపు అలభ్యములే!

అంతియే గాక... మన దేశము నందు 'సుబ్రహ్మణ్య స్వామి' వారినే 'నాగ దేవత'గ భావించి... సర్ప దోషములకు, సంతాన ప్రాప్తికి, వంధ్యా దోషములకు కూడ... ఆ స్వామినే పూజించు చున్నారు. ఈ విధానము దోషము కానప్పటికీ... సుబ్రహ్మణ్య స్వామి వారికి- ఆ దోషములను తప్పించ గల శక్తి యున్నప్పటికీ... అది "సరియైన విధానము కాద"ని పండితుల అభిప్రాయము! విజ్ఞులైన వారలు- ఇందు ఏవేని దోషములను సూచించిన... "మలి ముద్రణలో సవరించు కొందు మ"ని మనవి చేస్తూ... సెలవు తీసికొనే..........మీ..........

—ప్రకాశకులు

దామోదర గుణ మందిర సుందర వదనారవింద గోవింద
భవజలధిమథన మందర పరమం దర మపనయ త్వం మే॥
నారాయణ కరుణామయ శరణం కరవాణి తావకౌ చరణౌ
ఇతి షట్పదీ మదీయే వదన సరోజే సదా వసతు॥

MOHANPUBLICATIONS.COM



ఓమ్
శ్రీ శివాయ గురవే నమః

# నాగుల సంక్షిప్త చరిత్ర

శ్లో॥ గజాననం వరదం దేవం మూష కోత్తమ వాహనం।
ఏక దంతం త్రినయనం గౌరీ పుత్ర మహం భజే॥

విశిష్టమైన భారతీయ సంస్కృతి యందే గాక... సృష్టియందే నాగజాతి కొక ప్రత్యేక స్థానము కల్పించ బడియున్నది. పదునాలుగు లోకములలోను చివరన నుండే పాతాళ లోకము- ఈ జాతికి జన్మ స్థానము!

పాతాళ లోకవాసులు- నాగ రూపమును కలిగి యుంటారు. "దేవ, రాక్షస, యక్ష, గంధర్వ, నాగ, పితృ, మానుష గణములు" యను సప్త గణములలో... సర్ప గణ మొకటిగా పేర్కొన బడినది. ఈ సప్త గణములలో... నాగ, మానుష గణములకు- మహోత్తరమైన అవినాభావ సంబంధము ఉన్నట్లుగ చరిత్రలు ముఖ్యముగా తెలుపు చున్నవి.

నాగులు సహజముగా రజో గుణ స్వభావము కల వారు. వీరికి కోపము చాల అధికము! అయినను... అనుగ్రహము, దయ, ప్రేమ కూడ వీరి యందధికముగ నున్నవి. తమను ఆరాధించి, ఉపకారము చేయు వారి మీద విశేష ఆదరాభిమానములను కలిగి యుంటారు. తమకు, తమ జాతికి అపకారము తల పెట్టే.. వారి పట్ల... ద్వేషమును పెంచు కొని, పగను సాధించుటకు ప్రయత్నించు చుందురు.

అత్యధికముగా... గాలినే ఆహారముగ స్వీకరించుచు, బహు కాలము జీవించు ఈ నాగ జాతి స్వభావము- చాల విచిత్రముగా నుంటుంది. వీరికి- భూలోక వాసము, అచటి సుందర రమణీయ ప్రకృతి సౌందర్య శోభ మీద అధిక ప్రీతి; మానవ సహచర్యము, మనుష్యుల ఆచార వ్యవహారముల యందు ఆదరణ, అనురక్తిని కలిగి యుంటారు. అందుకే... మానవులకీ భూలోకములో- నాగులతో విడరాని బంధము ఏర్పడి యున్నది.

భారత ఖండములో... నాగులు దేవతలుగా పూజింపబడు చున్నారు. నాగులకు- దేవాలయములను నిర్మించి, నాగ దేవత విగ్రహముల నెందు... ప్రతిష్ఠించి, నిత్యార్చనలతో ఆరాధించే భారతీయులు- కోకొల్లలుగా వున్నారు. కొన్ని వంశములనుండీ నాగ దేవతలను పూజించకుండ... ఏ శుభ కార్యములనూ తల పెట్టరు. కొందరు దేవతా నామములను పోలిన పేరులనే తమ పిల్లలకు పెట్టుకొనుట కూడ మనకు తెలిసిన విషయమే!

నాగదేవత అనుగ్రహిస్తే... సంతానము లేని వారికి సంతతి కలుగుతుంది. దాంపత్య సౌఖ్యము లోపించిన వారు- అన్యోన్యముగా ఇష్టులై సుఖిస్తారు. పిల్లల చెవులకు, కండ్లకు సంబంధించిన వ్యాధులు దేవతానుగ్రహము వలన కుదుటపడుతవి. నాగులు తమను పూజించే వారికి శీఘ్రముగా అభీష్ట సిద్ధిని చేకూర్చే వర ప్రదాతలుగా ప్రఖ్యాతి వహించి యున్నారు.

ఈ నాగ దేవతారాధన- పురుషుల కన్నా... స్త్రీలలో అధికముగా కనిపిస్తుంది. "నాగ పంచమి, నాగుల చవితి" యను పర్వదినములలో... ప్రతి భారతీయ గృహిణి-ఉపవాస ముండి. నాగ దేవతకు- పూజలను జరుపుటయే గాక... పుట్టల వద్దకేగి, పాలు పోసి, పూజించి వస్తుంటారు. తమను గాక... తమ యొక్క నివాస స్థానములను-పూజింపనప్పటికీ... విశేషాను గ్రహమును చూపించే నాగ దేవతల ఉదార హృదయమునకు నిదర్శనమై యున్నది

ప్రతి దేవాలయము నందు విశేషముగా.. శివాలయములు. రావి చెట్ల మొదళ్ళు, ఆరామ ప్రదేశములు, ఉద్యాన వనములు, నదీ-నద తీరములు మొదలగు స్థలములలో.. నాగదేవతల వివిధ రూపములు గల అనేక విగ్రహ ములు ప్రతిష్ఠింపబడి; భక్తులచే-పూజింపబడు చున్నవి

భూలోకము నందు... సర్పములు కోకొల్లలుగా కనిపించును. "పాముల నెలవులు- సాధారణముగా పుట్టల" ని చెప్పుకుంటాము. కానీ... యథార్థము నకు పెరిగి యున్న పుట్టలు- పైకి కనిపించే నాగ నివాస చిహ్నములే గాని... నివాసయోగ్యములు మాత్రము కావు.

పుట్టలకు- అడుగు భాగములో... భూమికి- రంధ్రము ఉండి, చాల దూరము సొరంగము వలె వుంటుంది. ఆ లోపలి భాగము నందు మాత్రమే . నాగులు నివసిస్తుంటాయి. అంతే గాక... దట్టమైన అరణ్యముల యందలి



నిర్జన ప్రదేశములలోను, కొండల యొక్క బిలముల లోను, మహా వృక్షముల తొర్రల లోను నివాసమును కలిగి వుంటాయి. మరికొన్ని జాతి భేదము గల సర్పములు- సముద్ర, నదీ, ప్రాంత, కూపముల యందలి నీటి అడుగు భాగ ములో కూడ నివసించు చుంటవి.

## నాగ జాతికి మూల పురుషులు

సర్ప జాతికి మూల పురుషులు- ఎనిమిది మందిగ.. పురాణములు తెలుపు చున్నవి. మొదటి పక్షము వారు : 1] అనంతుడు, 2] వాసుకి, 3] తక్షకుడు, 4] శంఖ పాలుడు, 5] కులికుడు, 6] పద్ముడు, 7] మహా పద్ముడు, 8] కర్కోటకుడు. రెండవ పక్షము వారు : 1] వాసుకి, 2] తక్షకుడు, 3] ఐరావతుడు, 4] ధనంజయుడు, 5] కర్కోటకుడు, 6] శంఖ పాలుడు, 7] అనంతుడు, 8] శేషుడు!

వీరిలో .. వాసుకి, అనంత, శేషులు- సత్వగుణ ప్రధానులు! ఐరావత, ధనంజయ, శంఖ పాలురు- రజో గుణము గల వారు! తక్షక, కర్కోటకులు తమో గుణము గల వారు.

ఈ ఎనిమిదుగురు నాగ దేవతలే .. సమస్త సర్ప నాగ జాతికి- మూలమై యున్నారు. వీరి యొక్క- స్వరూప, స్వభావ లక్షణములే... మనకు కనిపించే పలు విధము లైన సర్పములలో- వ్యక్త మౌతుంటాయి. పాములను పూజించు వారికి- ఆ "పాములు" అంటే... వల్లమాలిన భయము కూడ వున్నది. "ఎందు వల్లన" అంటే .. 'పాము కాటు' వలన- విష గ్రస్తులై, మరణించుట జరుగు తుంది గనుక!

నాగజాతి యొక్క- పుట్టు పూర్వోత్తరములను పరిశీలిస్తే... నాగ జాతిలో- "తమ విషములో... ప్రాణములను తీయు శక్తి గల పాములు ఏడే" నని తెలియు చున్నది. ఈ పాములు కూడ ఏ కారణము లేకుండ... మనుషులను గానీ, పశువులను గాని కాటు వేయవు. వాటి కపకారము జరిగే పరిస్థితులు సంభవి స్తున్నప్పుడు... కేవలము తమ ఆత్మరక్షణ కొరకే ఆ పాములు కాటును వేస్తాయి. ఇంకొక విషయము ఏమిటంటే... ప్రతి దినము సర్ప జాతులు తమ్ము స్వేచ్ఛగా

MOHANPUBLICATIONS.COM

సంచరించ జాలవు. ఈ విషయమును- "ఆగద తంత్రము" వంటి గ్రంథములు తెలుపు చున్నవి.

ఆదివారము నాడు మాత్రమే 'తక్షక జాతి'కి చెందిన సర్పములు- విష పూరితమై, భూమిపై సంచరింపుచు నుండును. ఆ విధము గానే... సోమ వారము- 'శంఖ పాల జాతి' సర్పములు, మంగళ వారము- 'కర్కోటక జాతి' సర్పములు, బుధ వారము- 'వాసుకి జాతి' సర్పములు, గురు వారము నాడు 'ఐరావత జాతి' సర్పములు, శుక్ర వారము- 'ధనంజయ జాతి' సర్పములు, శని వారము- 'శేష జాతి' సర్పములు విషమును కలిగి; భూమి మీద సంచ రింపు చుండును.

అనంత జాతి సర్పములు- సహజముగా కనిపించవు. ఆ యా వారము లలో, ఆ యా జాతి సర్పములు- కాటు వేసి నప్పుడు... ప్రాణములు జీవించుట చాల దుర్లభము! మిగిలిన వారములలో- అన్య జాతి సర్పముల కాటు వలన... అంతగా ప్రాణా పాయము వుండదు.

మన దేశములో.. త్రాచు పాములుగా పేరు గనిన సర్పములు- 'తక్షక జాతి'కి సంబంధించినవి. నల్ల త్రాచులు మాత్రము... 'కర్కోటక' జాతికి సంబం ధించినవి. అనంత జాతి సర్పములు- బంగరు వన్నెను కలిగి యుండును. శంఖ పాల సర్పములు- తెలుపు రంగు గలవి. వాసుకి- కపిల వర్ణము, ధనంజ యము- ఎఱుపు వర్ణము, ఐరావతము- చిత్ర వర్ణము లేదా మాడిద రంగును కలిగి వుంటాయి. వీటిలో... స్త్రీ-పురుష లింగ భేదము కూడ కలదు. సర్ప ములు- అండజములు!

## నాగ (సర్ప) దోషము

"నాగ దోషము" యనునది- ఒక వ్యక్తికి సంబంధించి వుండ వచ్చును. లేదా వంశానుగతముగ కూడ సంప్రాప్తించ వచ్చును. "సామాన్యముగా... పైన తెలిపిన అష్ట విధ నాగ జాతులకు సంబంధించిన సర్పములను, వాటి సంత తిని- విచ్చారణముగా సంహరించినా, హింసించినా... అట్టి వారి వంశమున కీ దోషము సంప్రాప్త మౌతుంది" అని శాస్త్రములు తెలుపు చున్నవి.



శ్లో॥ హననం తాడనం చైవ బంధనం వాంసనం అథా .
సర్ప దోషం భవేద్యస్తు వంశాను క్రమ సంభవమ్॥
సజాత సర్ప హననం తాడనం హింసనం కుర్యా
ద్యంత వృద్ధిం సజా నాశి దోషై ర్బహు భిర్యుతమ్॥

(సర్ప విహారము)

సర్ప జాతికి ప్రత్యక్షముగా అపకారము చేయుటయే గాక పరోక్షముగా కూడ... హాని తల పెట్ట కూడదు. అవి నివసించు స్థలములను- భగ్నము చేయుట, వాటిని హింసించుటకు కావలసిన సాధన సంపత్తిని అంద జేయుట, హింసతో పాలు పంచుకొనుట వంటి పరోక్ష సహకారములు గూడ నాగ దోషము కలుగుటకు కారణము కాగలవు.

శ్లో॥ జ్ఞానతోఽజ్ఞాన తశ్చైవ ప్రత్యక్షం చ పరోక్షతః॥
హింసయా మారణం చైవ నాగ దోషం భవేన్నరః॥

(నాగ శాంతి)

శ్లో॥ కర్తా కారయితా చైవ ప్రేరకశ్చాను మోదకః॥
సుకృతం దుష్కృతం చైవ చత్వార స్సమ భాగినః॥

(విష్ణయ కాముడు)

ఏ కార్యము నైనా స్వయముగా నెఱ వేర్చు దానితో బాటుగా... ఆతని చేత- ఆ పనిని చేయించు వారు, దానిని ప్రేరేపించు వారు, ఆ పనిని చూస్తూ ఆమోదించు వారు కూడ... ఆ పని యొక్క ఫలితములను సమానముగా అను భవింప వలసి వుంటుంది. ఏ దోష సంబంధము- ఎంత బలవత్తరమై వుంటుందో దాని యొక్క ఫల ప్రభావము కూడ... అనుభవములో- అంతే బలమును కలిగి యుంటుంది.

సర్ప దోషము వలన సంభవించు పరిణామములు అశాంతికరము గాను, సహించలేనివి గాను, దారుణము గాను, దుఃఖ ప్రదము గాను ఉండును. సంతానము కలుగక పోవుటకు ప్రధానముగా... నాగ దోషమే కారణము|

అంగ విహీనులు, ఇంద్రియ వైకల్యము గలవారు జన్మించుట; పిల్లలు పుట్టిన వెంటనే గాని, కొంతకాలము పెరిగిన తరువాత గానీ చని పోవుట;

MOHANPUBLICATIONS.COM

దాంపత్య సౌఖ్యము లేక పోవుట, వివాహము కాక పోవుట, దంపతులు విడి పోవుట, బాల్య వైధవ్యము కలుగుట మొదలగు దుఃఖములు ఈ నాగ దోషము వలననే సంభవించు చున్నవి.

శ్లో॥ అపుత్రాః పుత్ర శోకం చ కురూపః పుత్రి జాయతే।
అభర్తా పతి హీనం చ పతి సంగ వివర్జితాః॥
భర్తు త్యక్తా భవే ద్రోగా జీవనం దుష్కరం భవేత్।
సర్ప దోషో భవేద్యస్తు కష్ట శోక భయావహమ్॥

(సర్ప వినాశము)

## స్త్రీలు-వంధ్యా దోషములు

“వంధ్య” యనగా సామాన్యముగా... “సంతాన యోగ్యము కాని” యని అర్థము! ఈ దోషము- స్త్రీలకు సంభవించు చుండ గలదు. వివిధము లైన అయోగ్య కర్మా చరణముల ద్వారా సంభవించు ఈ దోషము- పది విధము లుగా నుండి; స్త్రీలకు- దుఃఖ హేతువు లగు చున్నవి.

“తతో నాగ పూజా శాంతి దేవ పాప నివృత్తయే” యని చెప్పు యుండుట వలన... ఈ దశ విధ వంధ్యా దోషముల నివృత్తికి- నాగ దేవతారాధన, సర్ప శాంతి, నాగ పూజ మొదలగు శాంతి కర్మలను జరుపుట వలన... పాప నివృత్తి జరిగి; అభీష్ట సిద్ధి చేకూర గలదు.

శ్లో॥ స్త్రీ లక్షణ హీనాయా ఆది వంధ్యా ప్రకీర్తితాః॥

ఈ వంధ్యా దోషములలో మొదటిది- ‘ఆది వంధ్య’! స్త్రీలు తమ మైల గుడ్డలను (అపవిత్ర సమయములో)- చెట్లు, పొదలు మొదలగు వాని యందు పారవైచుటచే.. ఈ దోషము సంప్రాప్తమై; మరు జన్మ యందు- స్త్రీ లక్షణములు లోపించిన స్త్రీగా బుట్టి, సంతాన హీనురాలగును.

శ్లో॥ గర్భ వంధ్యా ద్వితీయస్యా ద్గర్భ భంగ కరీహసా॥

రెండవది- ‘గర్భ వంధ్య’! ఈ దోషము వంట చేయునప్పుడు పొయ్యిలో కట్టెల నుంచగా... అందలి జీవ రాశులు దగ్ధమగుట వలన ‘గర్భ వంధ్య’

MOHANPUBLICATIONS.COM



ప్రాప్తించి; స్త్రీలకు గర్భము వచ్చినను... ఆ పిండములు కనిపించక యుండు. కొన్ని దినముల కా గర్భము హరించి పోగలదు.

శ్లో॥ గర్భే వంధ్యా తృతీయాహి స్రావ పాతాది దూషితాః॥

“గర్భ వంధ్య” యనునది- మూడవ దోషము! ఇండ్లను కడుగు నప్పుడు, పాత్రలను శుభ్ర పఱచు వేళల యందు, పుష్పములను కోయు సమయముల యందు- తెలిసీ-తెలియక కొన్ని ప్రాణులు అంతరించు చుండ గలవు. అట్టి పాపము వలన... ఈ దోషము సంప్రాప్తమై; స్త్రీలకు రక్త స్రావములు, గర్భ పాతములు సంభవించు చుండ గలవు.

శ్లో॥ చతుర్థీ మృత వంధ్యాస్యా త్సర్వ దుఃఖ కరీహసా॥

నాలుగవది ‘మృత వంధ్య’! చిలుకలు, గోరు వంకలు, పావురములు మున్నగు వాటిని పెంచుట కొఱకై తెచ్చి; వాటికి అనువగు పోషణ యొనర్ప లేనప్పుడు... అవి మృతి నందిన- ఈ దోషమావహించునట్లు, కలిగిన సంతానము- ఐదు సంవత్సరముల లోపు వయస్సు వచ్చునను పెరిగి, నశించు చుండుటచే... స్త్రీలకు- అధిక దుఃఖము సంప్రాప్తించు చుండ గలదు.

శ్లో॥ పంచమం కదలీ వంధ్యా ప్రసూతా ఉత్తరోత్తరే।
పూర్వపూర్వ వినాశస్స్యా త్సదా చింత ప్రదాహసా॥

ఐదవదగు ‘కదళి వంధ్య’ నిరంతర దుఃఖములను కలుగ జేయ గలదు. స్త్రీలు- తలను దువ్వుకొను వేళల యందు- తలలోని పేలను- నిర్లక్ష్యముగా... పొట్టలను ఒత్తి, చంపుచు నుండెదరు. అట్టి పాప దోషము వలన... సంతానము కలుగుచున్న కొలది... పూర్వ సంతానము మృతి నొందు చుండ గలదు.

శ్లో॥ షష్ఠీతు కాక వంధ్యాస్యా దేక సంతతి సన్మతా
శిశు స్సమరణం యాతి సాపి దుఃఖం విధాస్యతి॥

“కాక వంధ్య” యనునది- ఆరవ దోషము! కూరలను తరుగు నప్పుడు- తగు జాగ్రత్తను వహించకుండ నుండుట వలన... అందలి పురుగులు మొదలగు జీవులు- ఖండింప బడుటచే... ఈ పాపము ప్రాప్తించి, స్త్రీలకు లేక లేక ఒకే ఒక సంతానము కలిగి; వెంటనే మృతి నొంద గలదు.

శ్లో॥ సప్తమీ చైవ వంధ్యాహి గ్రహ గ్రస్తా సదాహినా॥

ఏడవది యగు "దైవవంధ్య" యనునీ దోషము- తన ఇంటిని సదా ఆశ్రయించుకొని యున్న జీవులకు మరియు అతిథి-అభ్యాగతులకు ఆహారమును పెట్టక... వేదనను కలుగ జేయుట వలన సంప్రాప్తించి; తీవ్ర అనారోగ్యమును లేదా గ్రహ గ్రస్తము (భూత బాధలు) ప్రాప్తించి. దుఃఖింపు చుండ గలరు.

శ్లో॥ అష్టమీ యాతు వంధ్యా స్యాత్సా ప్రోక్తా పుష్ప నాశినీ॥

ఎనిమిదవది- 'రజో వంధ్య'| "చీమలను చంపుట, వాటి గమనమును కట్టు కట్టించుట; గోవులను దండించి, హింసించుట; పాలు త్రాపు దూడలను- బలవంతముగా లాగివేయుట" యను వానిచే... ఈ దోషము ప్రాప్తించి; స్త్రీలకు- రజో హరణామై, పుష్ప వతులు కాక యుందురు.

శ్లో॥ నవమీ నామయా వంధ్యా స్త్రీ ప్రజా దాయినీ మతా॥

తొమ్మిదవది- "స్త్రీ ప్రజా వంధ్య" యనునది. ఇతరులను (పిల్లలతో కూడిన సుఖ సంసారమును) చూచి ఓర్వ లేనితనము, అసూయలతో... నిష్కారణముగా వారిపై నిందలను మోపి; వారికపకారమును తల పెట్టుటచే; ఈ దోషము ప్రాప్తించి, స్త్రీలకు- బహు కాల పూజల వలన... కేవలము స్త్రీ సంతానము మాత్రమే జనించి; పురుష సంతతి లేకుండును.

శ్లో॥ భర్తృ విద్వేషిణీ నామ వంధ్యాయా దశమీ మతా॥

"భర్తృ విద్వేషిణీ వంధ్య" యనునది- పదియవది. స్త్రీలు- తమ పిల్లల యందు, తమ సవతి పిల్లల యందు... పక్ష పాత వైఖరి నవలంబించి; మాతృ హీనులైన- ఆ పిల్లలను హింసించుట వలన... ఈ దోషము ప్రాప్తించి; మరు జన్మలో... భర్త యందు, అతని తోటి సంయోగము నందు- తీవ్ర ద్వేషము గల వారై నిత్యము- భర్తతో కలహింపుచు, తమ యౌవనము- నిష్ప్రయోజన మగు చుండుట వలన... దుఃఖము చెందు చుండ గలరు.

శ్లో॥ ఏవం వంధ్యా దశ విధా స్సర్వే దుఃఖ ప్రదా స్మృతాః।
తద్దోష పరిహారార్థాయ పూజయే న్నాగ దేవతామ్॥

పది విధములైన ఈ వంధ్యా దోషములు- అనేక దుఃఖములకు మూల కారణమై యున్నవి. ఇవి- స్త్రీలకు ప్రాప్తింప చున్నను... పురుషులు కూడ వీటి ప్రభావమునకు లోను గావలసి యున్నది.



కాని- యున్న వివాహములను చెడ గొట్టుట. అన్యోన్యానురాగ బద్ధులై యున్న దంపతులను- విడ దీయుట; తన భార్యల యందు దక్క నాని మీదే- అధిక మక్కువను గలిగి, మిగిలిన వారిని- నిరాదరించుట; వేద విదులైన బ్రాహ్మణులను, గురువులను- బాధించుట వంటి పనుల వలన... పురుషులు పాప ప్రాప్తి నంది, మరు జన్మ యందు- ఈ పది విధము లైన వంధ్యా దోషములు గలిగిన నష్ట స్త్రీలలో... ఒకరిని పెండ్లి యాడి; వారితో బాటుగా వీరు గూడ.. దుఃఖము ననుభవించ గలరు.

ఈ దోష పరిహారము కొరకు... నాగ దేవతలను జప, హోమ, ప్రతిష్ఠా, దాన, పూజాదులచే నర్చింప వలెను. నాగ దేవతానుగ్రహము కలిగిన.. వంధ్యా దోషము అంతరించి; సత్సంతానము, వంశాభి వృద్ధి కలుగ గలవు

## నాగ దేవత సుబ్రహ్మణ్యుడు కాదు...

ఈశ్వర పుత్రుడైన సుబ్రహ్మణ్యేశ్వరుడు- ఒకానొక సమయమున... లోక కల్యాణార్థమై సర్ప రూపమును ధరించిన వటుల కొన్ని పురాణ గాథలు తెలుపు చున్నవి. ఈ కారణమును పురస్కరించు కొనియు మరియు సుబ్రహ్మణ్య స్వామి- పుట్ట యందు జన్మించుట చేతను కొందరు- సుబ్రహ్మణ్య స్వామినే... నాగ దేవతగా భావింపుచు న్నారు. మరి కొందరు నాగ దేవతా (సర్ప రూప మైన) విగ్రహములను సుబ్రహ్మణ్య స్వామిగా ఆరాధింపు చున్నారు.

సర్వ దోషములను- తొలగించి, సుఖ-సంపదలను కలిగించుటకు... సుబ్రహ్మణ్య స్వామి శక్తి గలవారై యున్నను... ఈయన నాగ దేవత మాత్రము కాదు. ఈ విషయము "కుమార తంత్రము" యను గ్రంథము నందలి సుబ్రహ్మణ్య ధ్యాన శ్లోకమును పరిశీలించిన తెలియ గలదు.

శ్లో॥ గాంగేయం వహ్ని గర్భం శరవణ జనితం
జ్ఞాన శక్తిం కుమారం
బ్రహ్మణ్యం స్కంద దేవం గుహ మమలగుణం
రుద్ర తేజ స్వరూపమ్॥

MOHANPUBLICATIONS.COM

సేనాన్యం తారకఘ్నం గురు మచల మీదం
కార్తికేయం షడాస్యం
సుబ్రహ్మణ్యం మయూర ధ్వజ రథ సహితం
దేవ దేవం నమామి॥

శ్లో॥ షడ్వక్త్రం శిఖి వాహనం త్రినయనం చిత్రాంబ రాలంకృతం
శక్తిం వజ్ర మసిం త్రిశూల మభయం ఖేటం ధను శ్చక్రకమ్॥
పాశం కుక్కుట మంకుశం చ వరదం దోర్భి ర్దధానం సదా
ధ్యాయే దీప్సిత సిద్ధిదం శివ సుతం వందే సురా రాధితమ్॥

ఈ పై రెండు శ్లోకముల యందు... సుబ్రహ్మణ్యునికి- సర్ప రూప మున్నట్టుల గోచరించుట లేదు.

"కుమార తంత్రము" యను గ్రంథము నందు...

"సర్వాభీష్ట ప్రదం తస్మా న్మహా పాతక నాశనం
సుబ్రహ్మణ్య ప్రసాదేన అప మృత్యు వినాశనమ్॥
ఆయు రారోగ్య మైశ్వర్యం పుత్ర పౌత్ర ప్రవర్ధనం
నాగ దోష హరం చైవ సర్వం సంపత్సుఖావహమ్"॥

అని యుండుట వలన... "సుబ్రహ్మణ్యేశ్వరుని- ఉపాసన, ఆరాధనల వలన... సమస్త పాపములు- పరిహారము లగుటయే గాక... నాగ దోషములు గూడ పరిహారములు కాగలవ"ని తెలియు చున్నదే గాని... "సుబ్రహ్మణ్యేశ్వరుడే నాగ దేవత" యని గానీ, "నాగ దేవతే... సుబ్రహ్మణ్య స్వామి" యను గానీ చెప్పుటకు కాన రాదు. ఆ యా విధానములను- ఆ యా దేవతా ప్రీతిగా నెఱ వేర్చుటయే ఉత్తమ మైన పద్ధతి గావున... సర్ప ప్రీతి కరమైన శాంతి విధానము లను- నాగదేవతలకే చేయవలెను గానీ .. సుబ్రహ్మణ్య స్వామికి చేయ తగదు.

# నాగ దేవతా స్వరూపము

శ్లో॥ ఏకాం సర్ప మయీం రమ్యాం ఫణీ మండల మండితాం
ద్విసర్ప వేష్టితాం చాపి ఫణి మండల మండితామ్॥

MOHANPUBLICATIONS.COM



ఏకే సర్పాకృతి- రమ్యము గాను, పడగ విప్పినట్లు గాను, రెండు నేత్రములు కలిగిన దాని గాను, రెండుగా చీలిన నాల్కలను, బయటికి సాచి యున్నట్లు గాను, మెలికలు తిరిగి నిలబడినట్లుగాను లేదా చుట్టుకొని శిరమును ధరించినట్లు గాను యున్నదే... నాగ దేవతా విగ్రహము!

అటులగాకుండ... పై లక్షణము లన్నింటితో- రెండు పాములు పెనవేసు కొని యున్నను... అదీ నాగ దేవతా స్వరూపమే!! ఈ దేవతా స్వరూపములను ప్రతిష్ఠించుట కొఱకు... నల్లని, తెల్లని రాళ్ళు శ్రేష్ఠము!!

"అథ దారు మయీం వాపి నిర్మితే న్నాగ సంజ్ఞికామ్"

అని చెప్ప యుండుట వలన- "కొయ్యతో చేసిన విగ్రహములు కూడ... ప్రతిష్ఠకు యోగ్యములే" యని తెలియు చున్నది.

స్వగృహము నందు లేదా మరి ఏ ఇతర స్థలముల యందైనను నిత్య, నైమిత్తిక పూజలను సలుపుటకు- "బంగారము, వెండి" యను లోహములచే తయారు గావింప బడిన విగ్రహములు శ్రేష్ఠము! ఇతరులకు- దాన మొసంగుటకు... వెండి లేదా రాగి విగ్రహములు యోగ్యములై యున్నవి. తాత్కాలిక మైన పూజల యందు... కొయ్యపై పెంసిలతో- విగ్రహమును వేసి, పూజించుట కూడ... ఆచారము నందు యున్నది.

శ్లో॥ కర్ష మాత్ర ప్రమాణేన మూర్తిం కుర్యా ద్యథా విధి॥

ఎనుబది గురి గింజల ఎత్తు అనగా , సుమారు రెండున్నర తులముల బరువు యుండునట్లు... నాగదేవతా విగ్రహమును- ఆగమ లక్షణ యుక్తముగా చేయింప వలెను. ఇతర లోహములు పనికి రావు. కేవలము భక్తి ప్రధానముగా పూజించే వారికి మాత్రమే... చిత్ర పటము పనికి వస్తుంది.

# నాగ పూజా క్రమము

నాగులకు- శుద్ధ పంచమీ తిథి, శుక్ర వారము, ఆది వారము చాల ముఖ్య మైన దినములు! చవితి తిథి కూడా ప్రీతి కర మైనదే!! పూర్ణిమ, షష్ఠి, ఏకాదశి, ద్వాదశి తిథులు; కృష్ణ పక్షము- పీటికి వ్యతిరేక దినములు! అందు

చలన .. సర్వ సంబంధ మైన శాంతి పూజలను- వీలైనంత వరకు.. శుక్ల పక్షములో- పంచమి నాడు గానీ, అంతకు పూర్వ దినములలో గానీ నిర్వహించుట మంచిది.

శ్లో॥ ద్వితీయా చ తృతీయా చ చతుర్థీ పంచమీ తథా
సప్తమ్యా మష్టమ్యాం కుర్యా త్పూర్ణ మాసీ చ శోభనే॥

"విదియ, తదియ, చవితి, పంచమి, సప్తమి, అష్టమి, పూర్ణిమ తిథులు ఉత్తమ మైనవ"ని కొన్ని గ్రంథములు తెలుపు చున్నవి. ఈ విధము గానే... సోమ, బుధ, గురు, శుక్ర వారములు శ్రేష్ఠములు! ఆర్ద్ర, ఆశ్లేష నక్షత్రములు- పై తిథి-వారములతో కూడిన యెడల... చాల విశేషము!

గృహము నందలి తూర్పు భాగములో.. గోమయము చేత- స్థల శుద్ధిని గావించి, ఐదు రంగులతో కూడిన ముగ్గులను పెట్టి, వివిధ అలంకారములతో కూడిన మంటపము నేర్పరుచ వలెను. ఆ మంటపము మధ్యలో... బియ్యమును రాశిగా పోసి; దాని యందు... కలశము నుంచ వలెను.

ఆ కలశము నందు- జలము, పంచామృతములు, పంచ గవ్యములు, సప్త మృత్తికలు, అష్ట గంధములు, పంచ రత్నములు, త్రిలోహములను వేసి దానిపై- నారి కేళ ఫలమును వస్త్ర సహితముగా నుంచి; నారాయణ మంత్రము చేత ఆవాహన గావించ వలెను.

కలశమునకు- ఎనిమిది దిక్కుల యందు.. ప్రాగాదిగా వాసుకి మొదలు నాగల అష్ట నాగ దేవతలను వరుస క్రమములో ఆవాహన మొనర్ప వలెను.

బంగారము లేదా వెండితో చేయ బడిన నాగ దేవతా విగ్రహమునకు- బింబ శుద్ధి మొదలగు సంస్కారములను గావించి; మంటపమునకు ముందు భాగము నందు యుంచి, ప్రాణ ప్రతిష్ఠాదుల నొనర్చిన పిమ్మట... పురుష సూక్త శ్రీసూక్త, సర్ప సూక్తములచే... వేదోక్త విధి గాను, పురాణోక్త విధి గాను- ధ్యానావాహనాది షోడశోపచార పూజలను సలిపి; ప్రదక్షిణ, నమస్కారములను గావించ వలెను. పూజానంతరము నందు... అర్ఘ్యములు నిచ్చి; నాగ దేవతను సంతృప్తి పరుచ వలెను.



పూజా దినమున- ఉపవాస వ్రతమును పాటించి, బ్రహ్మచర్య నిష్ఠతో కూడిన వారై, శాంత మనస్కులై; పూజను త్రికాలముల యందు పూర్తి చేసి. మఱునాడు- ఎనిమిది మందికి గానీ, ఇరువదికి గానీ- యథా శక్తిగా గానీ... బ్రహ్మచారులకు- భోజన మిడి; దక్షిణ-తాంబూలములను సమర్పించ వలెను.

కొందరు... మనసానీ పూజను గావించి, నాగుల చీర (ఎఱుపు రంగుపై- తెల్ల గరిని లేదా తెలుపు రంగుపై- ఎఱ్ఱ గరిని కలిగియున్న, ఎఱ్ఱటి అంచు గల చీర), రవికలను- దక్షిణ తాంబూల సహితముగా సమర్పించి; ఆమె ఆశీస్సులను పొందు చుండెదరు.

ఈ నాగ పూజను- విశేష దినముల నందు... ఈ ప్రకారము ఆచరించుచూ; ప్రతి నిత్యము గూడ... స్త్రీ-పురుషు లిరువురు గానీ లేదా కేవలము స్త్రీలు గానీ... షోడశోపచార విధిగా నిత్య పూజ జరుపుకో వచ్చును.

నాగ దేవతను పూజించు గృహమునందు దారిద్ర్యము లుండవు. అట్టి వారికి- పుత్ర-పౌత్ర-ప్రపౌత్రాభి వృద్ధిగా వంశ వృద్ధిని గలిగి; ఆయుష్షు సుఖ-శాంతులతో నుండ గలరు.

# పూజా విధి

**దీపార్చన:** మంటపమున కిరు ప్రక్కల యందు... దీపపు ప్రమిదల (కుందులను) నుంచి, వాటిలో... తూర్పు ముఖముగా ఐదు లేదా మూడు వత్తులను వేసి, ఆవు నేతితో- దీపారాధనమును గావించ వలెను. ఆ తరువాత... ఆ దీప స్తంభములకు- పసుపు-కుంకుమ, గంధ-పుష్పాక్షతల నిడి; నమస్కరించుచూ... ఈ క్రింది విధముగా ధ్యానించ వలెను.

**మంత్రము:-** ఓం ఉద్దీప్యస్వ జాతవేదోపఘ్నం నిర్ఋతిం మమ
పశూగ్ంశ్చ మహ్య మావహ జీవనం చ దిశో దిశ॥

శ్లో॥ దీపస్త్వం బ్రహ్మ రూపోఽసి జ్యోతిషాం ప్రభు రవ్యయః
ప్రాణాపాన సమాయుక్తం త్వం దీపం నమామ్యహమ్॥

శ్లో॥ దీపాయ బ్రహ్మ రూపాయ విష్ణు రూపాయతే నమః
రుద్ర రూప నమస్తుభ్యం దీప రూపాయతే నమః

శ్లో॥ జ్ఞాన దీప్తి కరం దీపం సాక్షిణ్యాం సర్వ కర్మణి
యత్కర్మ క్రియతే లోపం తత్కర్మ సఫలం భవేత్॥

**మంత్రము :-** దీప రాజాయ విద్మహే॥ స్వప్రకాశాయ ధీమహి॥ తన్నో జ్యోతిః ప్రచోదయాత్॥ దీప స్వరూప పర బ్రహ్మణే నమః॥ యథా శక్తి పూజా నమస్కారం సమర్పయామి॥

**సంకల్పము :-** ఓం ఆచమ్య॥ ఓం కేశవాయ స్వాహా। ఓం నారాయణాయ స్వాహా। ఓం మాధవాయ స్వాహా॥ ఓం గోవిందాయ నమః॥ ఓం విష్ణవే నమః॥ ఓం మధుసూదనాయ నమః॥ ఓం త్రివిక్రమాయ నమః॥ ఓం వామనాయ నమః॥ ఓం శ్రీ ధరాయ నమః॥ ఓం హృషీకేశాయ నమః॥ ఓం పద్మ నాభాయ నమః॥ ఓం దామోదరాయ నమః॥ ఓం సంకర్షణాయ నమః॥ ఓం వాసుదేవాయ నమః॥ ఓం ప్రద్యుమ్నాయ నమః॥ ఓం అనిరుద్ధాయ నమః॥ ఓం పురుషోత్తమాయ నమః॥ ఓం అధోక్షజాయ నమః॥ ఓం నారసింహాయ నమః॥ ఓం అచ్యుతాయ నమః॥ ఓం జనార్దనాయ నమః॥ ఓం ఉపేంద్రాయ నమః॥ ఓం హరయే నమః॥ ఓం శ్రీ కృష్ణాయ నమః॥

(మొదటి మూడు నామములనుచ్చరించి, మూడుమార్లు-'నీటిని' లోపలికి స్వీకరించ వలెను. ఆ తరువాత... మిగిలిన నామములను పఠించ వలెను.)

ఉత్తిష్ఠంతు భూత పిశాచాః ఏతే భూమి భారకాః ఏతే
షామ విరోధేన బ్రహ్మ కర్మ సమారభే॥ ఓం ఓం ఓమ్॥

(ప్రణవ మంత్రముచే... అక్షతలను, నీటిని భూమిపై చల్ల వలెను.)

దైవీ గాయత్రీ ఛందః॥ ఆత్మా ఋషిః॥ పరమాత్మా దేవతా॥ ప్రాణాయామే వినియోగః॥ ఓం భూః ఓం భువః ఓగ్‌ం సువః ఓం మహః ఓం జనః ఓం తపః ఓగ్‌ం సత్యం॥ ఓం తత్ సవితుర్వరేణ్యం భర్గో దేవస్య



ధీమహి ధియోయోనః ప్రచోదయాత్॥ ఓ మాపో జ్యోతి రసోఽమృతం బ్రహ్మ భూర్భువ స్సువరోమ్॥

(యథా శక్తిగా... ప్రాణాయామములను గావించ వలెను.)

మమ ఉపాత్త దురిత క్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ముద్దిస్య శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభన ముహూర్తే శ్రీ మహా విష్ణో రాజ్ఞయ ప్రవర్త మానస్య ఆద్య బ్రహ్మణః ద్వితీయ పరార్థే శ్వేత వరాహ కల్పే॥ వైవస్వత మన్వంతరే। కలియుగే। ప్రథమ పాదే। జంబూ ద్వీపే। భరత వర్షే। భరత ఖండే। మేరో ర్దక్షిణ దిగ్భాగే। శ్రీశైలస్య ఈశాన్య ప్రదేశే। శోభన గృహే। సమస్త దేవతా బ్రాహ్మణ హరి హర గురు చరణ సన్నిధౌ। అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమాన ..........సంవత్సరే...... ఆయనే .......ఋతౌ.......... మాసే........పక్షే..... తిథౌ ..........వాసరే ............... నక్షత్రే శుభ యోగ శుభ కరణ ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభ తిథౌ శుభ కాలే, శ్రీమాన్ ................గోత్రః నామ ధేయః ధర్మ పత్నీ సమేతః శ్రీమతః .........గోత్రస్య ...........నామ ధేయస్య ధర్మ పత్నీ సమేతస్య మమ సహ కుటుంబానాం ధర్మార్థ కామ మోక్ష చతుర్విధ పురుషార్థ ఫల సిద్ధ్యర్థం మమ ఇహ జన్మని జన్మాంతరేషు వా జ్ఞానతోఽజ్ఞాన కృత సకల పాపాప నోద నార్థం మమ పత్న్యాః ఆది వంధ్యాది దశ విధ వంధ్యా దోష నివారణార్థం॥ మయా వా మమ ధర్మ పత్న్యా వా ఇహ జన్మని జన్మాంతరేషు కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యైః కృతయా సర్ప, శుక శారికా మార్జాలాది హింసయా వా। గురు వృద్ధ, శిశు, గో మహిషీ బ్రాహ్మణాదీనాం హింసా తాడన బంధనాది వా, గర్భ పాత నిమిత్తౌషధ దానేన వా। గృహ దాహేన వా। సంభావిత ప్రతిబంధ నివారణార్థం భూత భవిష్య ద్వర్తమాన కాల త్రయేషు పరకీయ, పరమంత్ర, పరయంత్ర, పరతంత్ర, విష శల్య మూలికా చూర్ణ ప్రయోగా ద్యాభిచార జనిత సర్వారిష్ట నిరహరణార్థం॥ నక్షత్ర పూర్వ కాధిత్యాది నవ గ్రహాణాం దుష్ట స్థానం పరిత్యజ్య శుభ స్థాన స్థిత కటాక్షాను గ్రహ ప్రసాదేన సర్వాపః శాంతి పూర్వక దీర్ఘాయు

MOHANPUBLICATIONS.COM

ర్వీప్సిత ధన పుత్ర పౌత్రాది అవిచ్ఛిన్న సంతతి వృద్ధి పూర్వక క్షేమ స్థైర్య విజయాభయ పరిపూర్ణాయు రారోగ్య స్థిర లక్ష్మీ కీర్తి ప్రతిష్ఠాది సకల భోగ భాగ్య మహదైశ్వర్యాభి వృద్ధ్యర్థం చింతిత సకల మనోభీష్ట ఫల సిద్ధ్యర్థం నాగ దేవతా సంపూర్ణానుగ్రహ సిద్ధ్యర్థం అష్ట నాగ దేవతా ప్రీత్యర్థం మమ సంభవ ద్భిర్దవ్యైః సంభవ ద్భిరుపచారైః సంభవితా నియమేన యథా-శక్తికల్పోక్త ప్రకార ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే॥

(అక్షతలను, నీటిని పళ్ళెరములో వదల వలెను.)

## శారీరిక శుద్ధి

శరీరము యొక్క అంతః శుద్ధి కొఱకు... పంచ గవ్య ప్రాశనమును గావించ వలెనని శాస్త్ర ప్రమాణము!

**"పంచగవ్యములు"** నగా... 1] ఆవుపాలు, 2] ఆవు పెరుగు, 3] ఆవు నెయ్యి, 4] ఆవు పంచితము, 5] గోమయము! వీటిని- సమ భాగములుగా గానీ లేదా ఒక దాని కంటె నొకటి అధిక పాళ్ళుగా గానీ చెప్పిన ఒక పాత్రలో వేసి. కలిపి యుంచి; అందలి పంచ గవ్యములను- గాయత్రి, ధేను, శ్రీమన్నారాయణ మంత్రములచే... సభి మంత్రించి, ముమ్మారు ప్రాశన గావించ వలెను.

***గాయత్రీ మంత్రము :*** ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్॥

***ధేను మంత్రము :*** ఓం ఆయం గౌ పృశ్నిః రక్రమీ దసన న్మాతరం పునః పితరం చ ప్రియం ధ్సువః॥

***నారాయణ మంత్రము :*** ఓం నారాయణాయ విద్మహే వాసు దేవాయ ధీమహి తన్నో విష్ణుః ప్రచోద యాత్॥

***పంచ గవ్య ప్రాశన మంత్రము :*** జ్యోతి రహమస్మి బ్రహ్మ హమస్మి యోఽహమస్మి బ్రహ్మ హమస్మి అహమేవాహం మా జుహోమి స్వాహా॥

**శ్లో॥** యత్వగస్తి కృతం పాపం దేహే తిష్ఠతి మామకా।
ప్రాశనం పంచ గవ్య ధస్యహా త్వగ్నిరి వేంధనమ్॥



పత్నీ సహితముగా , మీరు పైరులు- పై ప్రాశన మంత్రములను పఠించుచూ... పంచ గవ్య ప్రాశనమును చేయ వలెను.

***బింబ శుద్ధి :*** బంగారము లేదా వెండితో చేయ బడిన నాగ దేవతా ప్రతిమను ఒక పాత్రయందుంచి, మంటపమునకు ముందు భాగము నందు యుంచిన ఈ చెప్పబడు ద్రవ్యములచే- స్నపనమును గావించిన తరువాత.. ఈ యా మంత్రములచే- బింబమునకు అలంకారమును చేయ వలెను.

పూర్వోక్త ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభ తిథౌ నాగ దేవతా పూజార్థ్యే కర్మణా ప్రతిమా శోధన పూర్వక బింబ శుద్ధిం కరిష్యే॥ ఇతి సంకల్ప్య॥

***కుశోదకము :*** ఓం కాండా త్కాండా త్ప్రరో హన్తి పరుషః పరుషః పరి ఏవానో దూర్వే ప్రతను సహస్రేణ శతేన చ యాశతేన ప్రతనోషి సహస్రేణ విరోహసి తస్యాస్తే దేవీష్టకే విధేమ హవిషా వయమ్॥

***మృత్తిక :*** అశ్వ క్రాంతే రథ క్రాంతే విష్ణు క్రాంతే వసుంధరా శిరసా ధారయిష్యామి రక్షస్వమాం పదే పదే॥ ఓం మృత్తికే బ్రహ్మ దత్తాసి కాశ్యపే నాభి మంత్రితా తయాహతేన పాపేన గచ్ఛామి పరమాం గతిమ్। మృత్తికే దేహమే పుష్టిం త్వయి సర్వం ప్రతిష్ఠితమ్॥

***హరిద్రోదక మంత్రము (పసుపు నీరు) :*** గౌరి మిమాయ సలిలాని తక్షత్యేక పదీ ద్విపదీ సా చతుష్పదీ అష్టాపదీ నవ పదీ బూభువీ సహస్రాక్షరా పరమే వ్యోమన్॥

***గంధోదకము :*** ఓం గంధ ద్వారాం దురాధర్షాం నిత్య పుష్టాం కరీషిణీం ఈశ్వరీగ్ం సర్వ భూతానాం తామి హోప హ్వయే శ్రియమ్॥

***ఆవు పాలు :*** ఓం ఆప్యాయ స్వసమేతుతే విశ్వత స్సోమ వృష్ణియం భవా వాజస్య సంగధే॥

***ఆవు పెరుగు :*** ఓం దధి క్రావణ్ణో అకారిషం జిష్ణో రశ్వస్య వాజినః సురభినో ముఖాకర త్ప్రణ ఆయూగ్ంషి తారిషత్॥

MOHANPUBLICATIONS.COM

**ఆవు నెయ్యి:** ఓం శుక్రమసి జ్యోతిరసి తేజోఽసి దేవోవః సవితోత్పునాత్వ చ్ఛిద్రేణ పవిత్రేణ వసో స్సూర్యస్య రశ్మిభిః॥

**తేనె:** ఓం మధు వాతా ఋతాయతే మధు క్షరన్తి సింధవః మాధ్వీర్నః సన్త్వోషధీః॥ మధునక్త ముతోషసి మధుమ త్పార్థివగ్ం రజః మధు ద్యౌరస్తునః పితామధు మాన్నో వనస్పతి ర్మధుమాగ్ం అస్తుసూర్యః॥

**శర్కర:** ఓం స్వాదుః పవస్వ దివ్యాయ జన్మనే స్వాదు రింద్రాయ సుహవేతు నామ్నే స్వాదు ర్మిత్రాయ వరుణాయ వాయవే బృహస్పతయే మధుమాగ్మ్ అదాభ్యః॥

**ఫలోదకము:** ఓం యాః ఫలినీర్యా అఫలా పుష్పా యాశ్చ పుష్పిణీః బృహస్పతి ప్రసూతా స్తానో ముఞ్చన్త్వగ్ం హసః॥

**శుద్ధోదకస్నానం:** ఓం ఆపోహిష్ఠామయోభువః తాన ఊర్జే దధాతన మహేరణాయ చక్షసే యోవశ్శివ తమోరసః తస్య భాజయతే హనః ఉశతీరివ మాతరః తస్మా అరంగ మామవః యస్య క్షయాయ జిన్వథ ఆపోజనయథాచనః॥

**అలంకారము:** ఓం రాజాధి రాజాయ ప్రసహ్య సాహినే నమో వయం వైశ్రవణాయ కుర్మహే సమే కామాన్ కామ కామాయ మహ్యం కామేశ్వరో వైశ్రవణో దదాతు కుబేరాయ వైశ్రవణాయ మహా రాజాయ నమః॥

ఈ ప్రకారము... లింబ శుద్ధి వొనర్చి. అలంకారము గావించిన నాగ ప్రతిమను- అగ్రములు గల తమల పాకులపై నుంచ వలెను.

## పీఠ పూజ

పూర్వోక్త ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభ తిథౌ నాగ పూజాఖ్యే కర్మణి పీఠ దేవతా ప్రీత్యర్థం పీఠార్చనం కరిష్యే॥ ఇతి సంకల్ప్య॥

(పీఠము నందలి... ఆయా స్థానములపై- మంత్రముల నుచ్చరించుచూ... పుష్పాక్షతల నుంచ వలెను.)

MOHANPUBLICATIONS.COM



**(తూర్పున దిశ యందు)** పూర్వ ద్వారే॥ ఓం ద్వార శ్రియై నమః॥ ధాత్రే నమః॥ విధాత్రే నమః॥ అధర్మాయ నమః॥ ఋగ్వేదాయ నమః॥ హరాయ నమః॥

**(దక్షిణ దిశ యందు)** దక్షిణ ద్వారే॥ ఓం ద్వార శ్రియై నమః॥ చండాయ నమః॥ ప్రచండాయ నమః॥ అజ్ఞానాయ నమః॥ యజుర్వేదాయ నమః॥ నిగమాయ నమః॥

**(పశ్చిమ దిశ యందు)** పశ్చిమ ద్వారే॥ ఓం ద్వార శ్రియై నమః॥ విజయాయ నమః॥ సృష్టి కర్త్రే నమః॥ అవైరాగ్యాయ నమః॥ జయాయ నమః॥ సామ వేదాయ నమః॥

**(ఉత్తర దిశ యందు)** ఉత్తర ద్వారే॥ ద్వార శ్రియై నమః॥ బలాయై నమః॥ ప్రబలాయ నమః॥ అనైశ్వర్యాయ నమః॥ జగద్ధాత్రే నమః॥ అధర్వణ వేదాయ నమః॥

**(ఆగ్నేయే)** ధర్మాయ నమః॥

**(నైరృత్యామ్)** జ్ఞానాయ నమః॥

**(వాయవ్యామ్)** వైరాగ్యాయ నమః॥

**(ఈశాన్యామ్)** ఐశ్వర్యాయ నమః॥

**(మధ్యే)** చిచ్ఛక్త్యై నమః॥ సత్వాయ నమః॥ రజసే నమః॥ తమసే నమః॥ పత్రేభ్యో నమః॥ దళేభ్యో నమః॥ కేసరేభ్యో నమః॥

**(తన్మధ్యే)** కర్ణికాయ నమః॥

**(తన్మధ్యే)** దశ కళాత్మనే వహ్ని మండలాయ నమః॥ వహ్ని మండలాధిపతయే బ్రహ్మణే నమః॥ (తన్మధ్యే) ద్వాదశ కళాత్మనే సూర్య మండలాయ నమః॥ సూర్య మండలాధి పతయే విష్ణవే నమః॥

**(తన్మధ్యే)** షోడశ కళాత్మనే చంద్రమండలాయనమః॥ చంద్రమండలాధిపతయే రుద్రాయ సర్వేశ్వరాయ నమః॥

**(తన్మధ్యే)** సౌవర్ణ మండలాయ నమః॥

(తన్మధ్యే) సహస్ర దళ పద్మాయ నమః। కల్పవృక్షాయ నమః। నవరత్న ఖచిత సింహాసనాయ నమః॥

(తన్మధ్యే) అష్ట నాగ దేవతాభ్యో నమః॥ ఇతి పీఠార్చనం కుర్యాత్॥

(ఈ ప్రకారముగా... పీఠమును పూజించవలెను.)

# ప్రతిమ, కలశ ఆవాహనములు

పూర్వోక్త ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభ తిథౌ నాగ పూజాఖ్యే కర్మణి విఘ్న కలశావాహన పూర్వక అష్ట నాగ దేవతా వాహనం కరిష్యే॥ ఆదౌ కలశా రాధనం కరిష్యే॥ ఇతి సంకల్ప్య॥

(కలశము నలంకరించి, ముందుగా... ఆ యా మంత్రములచే ఆ యా ద్రవ్యముల నుంచి, పూజించవలెను.)

**జలములు :** ఇమమ్మే వరుణ శృధీ హవ మద్యా చ మృడయ త్వామవస్యు రాచకే తత్త్వాయామి బ్రహ్మణా వన్దమాన స్తదాశాస్తే యజమానో హవిర్భిః॥ కలశే ఉదకం పూరయిత్వా

**పంచామృతములు :** ఆవు యొక్క - పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచదారలు!

శ్లో॥ దధి సర్పి మధు క్షీరై శ్శర్కరేణ ఫలై స్సహ।
పంచామృతై ర్మయార్పితం కలశాంబు సంశ్రితమ్॥

**పంచ గవ్యములు :** ఆవు యొక్క - పాలు, పెరుగు, నెయ్యి, పేడ, మూత్రము!

శ్లో॥ గవ్యై రావిర్భవం శ్రేష్ఠం పంచానాం గవ్య పూరితం।
మోదయే సర్వ దేవానాం నిక్షిప్తే త్కలశోదకమ్॥

**సప్త మృత్తికలు :** రథ శాల, అశ్వ శాల, గో శాల, గజ శాల, ఒంటెల శాల, నాలుగు దారులు కలిసిన స్థలము, పుట్ట, ఏటియందు సేకరించిన మట్టి!



శ్లో॥ అఘానాం నాశనం పుణ్యం దేహానాం పుష్టి కారణం।
ఋషీణాం మంత్రితం పూర్వం నిక్షిపే త్కలశోదకమ్॥

**అష్ట గంధములు :** గంధము, చందనము, కస్తూరి, గోరోచనము, కర్పూరము, కుష్ఠము, తక్కోలకము, కురు వేరు.

శ్లో॥ అష్ట సిద్ధి ప్రదాతారం పుష్టి కాంతి వివర్ధనం।
లక్ష్మీ ప్రదం శ్రీ కరం గంధం నిక్షిప్తే త్కలశాంబుజైః॥

**నవ ధాన్యములు :** గోధుమలు, యవలు, పెసలు, సెనగలు, కందులు, అలసందలు, నువ్వులు, మినుములు, ఉలవలు!

శ్లో॥ బల వీర్య రసోపేతం సర్వ రోగ నికృంతనం।
తేజో వృద్ధికరం పుణ్యం సర్వౌషధీ ప్రతిష్ఠితమ్॥

**పంచ రత్నములు :** వజ్రము, పుష్య రాగము, పచ్చ, నీలము, ముత్యము.

శ్లో॥ సుసార హీర మౌక్తికై ర్పుష్య రాగైశ్చ గారుడం।
రత్నం ప్రాణ మయం పూజ్యం నిక్షిప్తే త్కలశాంబుజమ్॥

**త్రి లోహములు :** బంగారము, వెండి, రాగి.

శ్లో॥ సువర్ణం రజితం తామ్రం గుణానాం త్రయ సంజ్ఞికం।
గుణ కర్మ విభాగయే క్షిప్త్వా త్కలశ వారిణామ్॥

**పంచ పల్లవములు :** నేరేడు, వేప, కడంబ, మామిడి, తమాలము.

శ్లో॥ జంబూ నింబ కదంబామ్ర నాగ వల్లీ చ పల్లవైః।
సర్వ విఘ్న హరం జ్ఞేయం నిక్షిప్తే త్కలశ స్థితమ్॥

## నారికేళము (కొబ్బరి కాయ) :

శ్లో॥ సుఫల సఫలం జ్ఞేయం పూర్ణ ఫలం శిరస్సుతం।
నారికేళం వినిక్షిప్య సర్వ కామ్య ఫల ప్రదమ్॥

MOHANPUBLICATIONS.COM

## వస్త్రము :

శ్లో॥ సదశం నూతనం శ్రేష్ఠం వర్ణ్య రక్షాకరం పరం।
వస్త్ర ద్వయం వద్వా దేవ కలశే పరివేష్టితమ్॥

పై విధముగా అలంకరించి ఉంచిన కలశమును- పురుష సూక్త పఠన మొనర్చి, నారాయణ స్వరూపముగా పీఠ మధ్యమున నుంచి ఆవాహన మొనర్చవలెను.

హస్త ద్వయేన కలశం గృహీత్వా। పురుషసూక్తం పఠిత్వా॥

**పురుషసూక్తమ్ :** ఓం సహస్ర శీర్షా పురుషః సహస్రాక్ష స్సహస్రపాత్ స భూమిం విశ్వతో వృత్వా అత్యతిష్ఠ ద్దశాంగులమ్॥ పురుష ఏ వేదగ్ం సర్వం...............అయనాయ విద్యతే॥

MOHANPUBLICATIONS.COM

కలశం మంటప మధ్యే నిధాయ। నాగ దేవతా పూజార్థ్యే కర్మణి అయం కలశే ఓం భూః నారాయణ మావాహయామి। ఓం భువః నారాయణ మావాహయామి। ఓగ్ం సువః నారాయణ మావాహయామి। ఓం భూర్భువ స్సువః నారాయణ మావాహయామి॥ (అక్షతలను చల్లవలెను)

అష్ట నాగ దేవ తావాహనం కరిష్యే॥

### మంత్రము-1

కాళికో నామ సర్పో నవ నాగ సహస్ర బలః యమునా

హ్రదేహ జాతో యో నారాయణ వాహనః॥

శ్లో॥ నమస్తే భుజంగేశ జగదాధార మూర్తిమాన్
ఆగచ్ఛ సుర శ్రేష్ఠ సర్వాభీష్ట ప్రదోభవ॥

కలశస్య పూర్వ దిగ్భాగే వాసుకి మావాహయామి వాసుకిం సాంగం సాయుధం స శక్తి పత్నీ పుత్ర పరివార సహితం స్థాపయామి పూజయామి।

(కలశమునకు-తూర్పు భాగములో... వాసుకిని ఆవాహన చెయ్యాలి )



### మంత్రము-2 :

ఆజగరో నామ సర్ప స్సర్పిర విషో మహాన్ తస్మిన్

సర్ప సుధిత్ర స్తేనత్వా స్థాపయామసి।

శ్లో॥ నమస్తే భుజంగేశ... ప్రదోభవ॥

కలశస్య ఆగ్నేయ దిగ్భాగే తక్షక మావాహయామి॥ తక్షకం సాంగం సాయుధం స శక్తి పత్నీ పుత్ర పరివార సహితం స్థాపయామి పూజయామి॥

(కలశమున ఆగ్నేయ భాగములో... తక్షకుని ఆవాహన చెయ్యాలి.)

### మంత్రము-3 :

సర్ప స్సర్పో ఆజగర స్సర్పి రవిషో మహాన్ తస్య

సర్పా త్సింధవ స్తస్మాద్ద మశీమహి॥

శ్లో॥ నమస్తే భుజంగేశ..... ప్రదోభవ॥

కలశస్య దక్షిణ దిగ్భాగే ఐరావత మావాహయామి॥ ఐరావతం సాంగం సాయుధం...... పూజయామి॥

(కలశమునకు- దక్షిణ భాగములో... ఐరావతుని ఆవాహన చెయ్యాలి.)

### మంత్రము-4 :

నమోఽస్తు సర్పేభ్యో యేకే చ పృథివీ మను

యే అంతరిక్షే యే దివితేభ్య స్సర్పేభ్యో నమః॥

శ్లో॥ నమస్తే భుజంగేశ......... ప్రదోభవ॥

కలశస్య నైరృతి దిగ్భాగే ధనంజయ మావాహయామి॥ ధనంజయం సాంగం సాయుధం... పూజయామి॥

(కలశమునకు- నైరృతి భాగములో, .ధనంజయుని ఆవాహన చెయ్యాలి.)

**మంత్రము-5 :**

కర్కోటకో నామ సర్పో యో దృష్టీ విష ఉచ్యతే
తస్య సర్పస్య సర్పత్వం తస్మై సర్ప నమో౽స్తుతే॥

శ్లో॥ నమస్తే భుజంగేశ...... ప్రదోభవ॥

కలశస్య పశ్చిమ దిగ్భాగే కర్కోటక మావాహయామి॥ కర్కోటకం సాంగం సాయుధం...... పూజయామి॥

(కలశమునకు-పశ్చిమ భాగములో.. కర్కోటకుని ఆవాహన చెయ్యాలి.)

MOHANPUBLICATIONS.COM

**మంత్రము-6 :**

యా ఇషవో యాతు ధానానాం యేవా వనస్పతీం రను
యేవా వటేషు శేరతే తేభ్య స్సర్పేభ్యో నమః॥ యేదో
రోచనే దివో యేవా సూర్యస్య రశ్మిషు యేషామః
ప్సు షదస్కృతం తేభ్య స్సర్పేభ్యో నమః॥

శ్లో॥ నమస్తే భుజంగేశ.......ప్రదోభవ॥

కలశస్య వాయువ్య దిగ్భాగే శంఖపాల మావాహయామి శంఖపాలం సాంగం సాయుధం.........పూజయామి॥

(కలశమునకు- వాయువ్య భాగములో... శంఖపాలుని ఆవాహన చెయ్యాలి.)

**మంత్రము-7 :**

యది కాళిక దూతస్య యదికా కాళికాద్భయాత్
జన్మ భూమి మతిక్రాన్తో నిర్విషో యాతి కాళికః॥

శ్లో॥ నమస్తే భుజంగేశ.......... ప్రదోభవ॥



కలశస్య ఉత్తర దిగ్భాగే అనంత మావాహయామి. అనంతం సాంగం సాయుధం............పూజయామి॥

(కలశమునకు-ఉత్తరభాగములో... అనంతుని ఆవాహన చెయ్యాలి.)

**మంత్రము-8 :**

యశస్కర కులవంతం ప్రభుత్వం తస్మైవ రాజాధిపతి
రూపవాన పండిత్వ నాగాశ్చ పతి శ్వరాణాం సుమంగల్యం
సతతం దీర్ఘ మాయుః॥

శ్లో॥ నమస్తే భుజంగేశ..........ప్రదోభవ

కలశస్య ఈశాన్య దిగ్భాగే శేష మావాహ యామి॥ శేషం సాంగం సాయుధం.........పూజయామి॥

(కలశమునకు- ఈశాన్య భాగములో... శేషుని ఆవాహన చెయ్యాలి.)

ఆవాహిత అష్ట నాగ దేవతాభ్యో నమః ఇదమర్ఘ్యం। ఇదం పాద్యం। ఇదమాచమనీయం। స్థిరోభవ। వరదోభవ। సుముఖోభవ। సుప్రసన్నోభవ। స్థిరాసనం కురు॥

## నాగ ప్రతిమ ఆవాహనము

అలంకృత నాగ ప్రతిమాం హస్త ద్వయేన గృహీత్వా ఉత్థాయ, సర్ప సూక్తం పఠిత్వా, పీఠే ప్రతిష్ఠాప్య॥

(పూర్వము నందు అలంకారము గావింప బడిన నాగ దేవతా ప్రతిమను-హస్తములతో తీసికొని, లేచి నిలబడి, సర్ప సూక్తమును పఠించి, పీఠముపై నుంచ వలెను.)

మం॥ ఆమీపహా వాస్తోష్పతే విశ్వా రూపా ణ్యావిశన్.........
స్థాపయామసి (ఇతి సర్ప సూక్తః)

శ్లో॥ ఆవాహ యామి సర్వేశం ద్విభుజం పీత వాససం॥
వీణా పంచ సంయుక్తం సర్వాభరణ భూషితమ్॥

శ్లో॥ ఏహి సర్ప మహా భాగ నాగేస్మిన్ సన్నిధిం కురు
పూజార్థం చ మయా భక్త్యా ప్రార్థయామి సమాహిత।

కళశస్య పురతః సాంగ సాయుధ స శక్తి పత్నీ పుత్ర పరివార సమేత స్వర్ణ ప్రతిమా రూపేణ నాగ దేవతా మావాహ యామి॥ స్థాప యామి। పూజయామి॥ స్థాపనానంతరం ఇద మర్ఘ్యం। ఇదం పాద్యం। ఇద మాచమ నీయం॥ నాగ దేవతాభ్యో నమః॥ స్థిరోభవ। వరదోభవ। సుముఖోభవ। సుప్రసన్నోభవ। మమాభిముఖోభవ। స్థిరాసనం కురు॥

(పీఠముపై పెట్టిన నాగ ప్రతిమకు - ముమ్మారు ఆకుతో నీటిని చల్లి, పుష్పాక్షతలను చల్లి నమస్కరించ వలెను.)

MOHANPUBLICATIONS.COM

## ప్రాణ ప్రతిష్ఠ

పూర్వోక్త ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభ తిథౌ అస్మిన్ నాగ పూజాఖ్యే కర్మణి ఆవాహిత దేవతా సహిత నాగ దేవతాయాః ప్రాణ ప్రతిష్ఠాపనం కరిష్యే॥ ఇతి సంకల్ప్య॥

(నిత్య పూజ యందు... ఒక మారు ప్రాణ ప్రతిష్ఠను గావించిన ప్రతిమ కు- తిరిగి ప్రాణ ప్రతిష్ఠను జరుప నవసరము లేదు. ఇవి... ప్రత్యేక పూజల విషయము!)

ఓం అస్యశ్రీ మంటప స్థిత ఆవాహిత దేవతా సహిత నాగ దేవతా ప్రాణ ప్రతిష్ఠాపన మహా మంత్రస్య। బ్రహ్మ విష్ణు మహేశ్వరా ఋషయః। ఋగ్యజుస్సామా థర్వణాని ఛందాంసి। జగత్సృష్టి స్థితి సంహార కారిణీ ప్రాణ శక్తిః పరా దేవతా। ఆం బీజం। హ్రీం శక్తిః। క్రోం కీలకం। పీఠస్థిత ఆవాహిత దేవతా ప్రాణప్రతిష్ఠా సిద్ధ్యర్థే జపే వినియోగః॥

ఓం అం కం ఖం గం ఘం ఙం పృథి వ్యప్తేజో వాయ్వాకా శాత్మనే।
ఆం హ్రాం అంగుష్ఠాభ్యాం నమః —— హృదయాయ నమః॥



ఓం ఇం చం ఛం జం ఝం ఞం శబ్ద స్పర్శ రూప రస
గంధాత్మనే ఈం హ్రీం తర్జనీభ్యాం నమః॥ —— శిరసే స్వాహా.
ఓం ఉం టం ఠం డం ఢం ణం శ్రోత్ర త్వక్చక్షు ర్జిహ్వా ఘ్రాణాత్మనే
ఊం హ్రూం మధ్యమాభ్యాం నమః॥ —— శిఖాయై వషట్॥
ఓం ఏం తం థం దం ధం నం వాక్పాణి పాద పాయూప స్థానాత్మనే।
ఐం హ్రైం అనామి కాభ్యాం నమః॥ ----- కవచాయ హుమ్॥
ఓం ఓం పం ఫం బం భం మం వచన దాన విసర్గానందాత్మనే।
ఔం హ్రౌం కనిష్ఠి కాభ్యాం నమః॥ --- నేత్ర త్రయాయ వౌషట్॥
ఓం అం యం రం లం వం శం షం సం హం ళం క్షం మనో బుద్ధి
చిత్తాహంకార జ్ఞానాత్మనే అః హ్రః, కర తల కర పృష్ఠా భ్యాం
నమః॥ —— అస్త్రాయ ఫట్.
ఓం భూర్భువ స్సువరోమితి దిగ్బంధః॥

**ధ్యానము :**

శ్లో॥ రక్తాంభోధి స్తపోతోల్లస దరుణ సరోజాధి రూఢా కరాబ్జైః
పాశం కోదండ మిక్షూద్భవ మణి గణ
మప్యంకుశం పంచ బాణాః
బిభ్రాణాస్సృక్కపాలం త్రినయన
విలస త్పీన వక్షోరు హాఢ్యా
దేవీ బాలార్క వర్ణా భవతు సుఖ కరీ ప్రాణశక్తిః పరానః॥
దేవతా పీఠోపరి వర్ణ సహిత హస్తే నాభి మస్తు!

(దేవతా పీఠముపై... ఒక ఆకును - హస్త సహితముగా నుంచి, అభి మంత్రించ వలెను.)

**మంత్రము :**

ఓం అసునీతే పునరస్మాసు చక్షుః పునః ప్రాణమిహినో దేహి భోగం।
జ్యోక్పశ్యేమ సూర్య ముచ్చ రంత మనుమతే మృడయాన స్వస్తి।

ఓం ఆం హ్రీం క్రోం యం రం లం వం శం షం సం హం ళం క్షం నాగ దేవతాః॥ ప్రాణ ఇహ ప్రాణ జీవ ఇహ జీవ స్థితాః॥ ఓం ఆం హ్రీం క్రోమ్॥

**మంత్రము :**

అమృతం వై ప్రాణా అమృత మాపః ప్రాణా నేవ యథా స్థాన ముపహ్వయతే॥

నాగదేవతాః ప్రాణ ఇహ ప్రాణ జీవ ఇహ జీవ స్థితః త్వఙ్మన శ్చక్షుః శ్రోత్ర జిహ్వా ఘ్రాణ వాక్పాణి పాద పాయూపస్థాది సర్వేంద్రియాణి సర్వే తత్త్వాని ఇహైవాగత్య సుఖం చిరం తిష్ఠంతు స్వాహా॥

సర్వే దేవాః॥ స్థిరో భవ వరదో భవ సుముఖో భవ సుప్రసన్నో భవ మమాభిముఖోభవ సర్వ ప్రాణేంద్రియాద్యవయవాని సుస్థిరో భవ స్వప్రకాశన సిద్ధి కృపా

(అక్షతలను చల్లి, నమస్కరించ వలెను.)

పురుష సూక్త శ్రీ సూక్త సహిత

## షోడశోపచార పూజ

ఆచమ్య॥ ఓం కేశవాయ స్వాహా...... శ్రీ కృష్ణాయ నమః॥

శుభే శోభనే అభ్యుదయ ముహూర్తే...... శుభ తిథౌ ఆవాహిత దేవతా సహిత నాగ దేవతా ప్రీత్యర్థం కల్పోక్త ప్రకారేణ పురుష సూక్త, శ్రీ సూక్త పూర్వక షోడశోపచార పూజాం కరిష్యే॥ ఇతి సంకల్ప్య॥

(ప్రారంభములో... దీపారాధనమును గావించి, సంకల్పమును చెప్పు కొనిన తరువాత... ప్రతి నిత్యము ఈ షోడశోపచార పూజను గావించవచ్చును.)

శ్లో॥ ఆగమార్థంతు దేవానాం గమనార్థంతు రాక్షసాం।
కుర్వే ఘంటారావం తత్ర దేవ తాహ్వాన లాంఛనమ్॥

(ఘంటా నాదమును గావించ వలెను.)

MOHANPUBLICATIONS.COM



ఆత్మ ద్రవ్య స్థల శుద్ధ్యర్థం కలశ పూజాం కరిష్యే॥
కలశం గంధ పుష్పాక్షతై రభ్యర్చ్య॥ అభిమంత్ర్య॥

(రాగి లేదా కంచు చెంబు నందు- నీటిని పోసి, ఆ చెంబు నలంకరించి; ఆ నీటి యందు- గంధ పుష్పాక్షతలను వేసి, ఒక తమలపాకును- దానిపై బోర్లించి యుంచి; ఈ క్రింది విధముగా పఠి మంత్రించ వలెను.)

**మంత్రము :**

ఆకలశేషు ధావతి పవిత్రే పరిషిచ్యతే ఉక్థై ర్యజ్ఞేషు వర్ధతే॥

శ్లో॥ కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్ర సమాశ్రితః
మూలే తత్ర స్థితో బ్రహ్మా మధ్యే మాతృ గణా స్మృతాః॥
కుక్షౌతు సాగరా స్సర్వే సప్త ద్వీపా వసుంధరా
ఋగ్వేదోఽథ యజుర్వేదః సామ వేదో హ్యథర్వణః
అంగైశ్చ సహితా స్సర్వే కలశాంబు సమాశ్రితాః॥

**మంత్రము :**

ఓం ఆపోవా ఇదగ్ం సర్వం విశ్వా భూతాన్యాపః ప్రాణావా ఆపః పశవ ఆపో న్నమాపోఽమృత మాప స్సమ్రా డాపో విరా డాప స్స్వరా డాప శ్ఛందాగ్ స్యాపో జ్యోతీగ్ ష్యాపో యజూగ్ ష్యాప స్సత్య మాప స్సర్వా దేవతా ఆపో భూర్భువ స్సు వరాప ఓమ్॥

శ్లో॥ గంగే చ యమునే చైవ గోదావరి సరస్వతి।
నర్మదే సింధు కావేరి జలేఽస్మిన్ సన్నిధిం కురు॥

ఆయాంతు నాగ దేవతా పూజార్థం మమ దురిత క్షయ కారకాః॥ కలశోదకేన పూజా ద్రవ్యాణి దేవ మాత్మానం చ సంప్రోక్ష్య॥

(కలశము లోని నీటిని ఆకుతో పూజా ద్రవ్యముల పైన, దేవుని పైన, తన పైన చల్లుకొన వలెను. పూజయందు ఈ ఉదకమును మాత్రమే ఉపయోగించ వలెను.)

**ధ్యానము :** (పుష్పాక్షతలను తీసికొని, చేతి నిలబడి ఈ క్రింది ధ్యానమును గావించి, స్వామిపై- పుష్పాక్షతల నుంచ వలెను.)

శ్లో॥ వాసుకి స్తక్షక శ్చైవ ఐరావత ధనంజయౌ।
కర్కోటక శ్శంఖ పాలో హ్యనంత శ్శేష దేవతాః॥

శివ భూషణ నాగేంద్ర బలి సద్మాధిప ప్రభో।
హృధ్యాన యామి త్వాం దేవ ప్రసన్నో భవమే సదా॥

విష్ణు లోకే చ యే సర్పాః వాసుకీ ప్రముఖాశ్చయే।
రుద్ర లోకే చ యే సర్పాః తక్షక ప్రముఖాశ్చయే॥

ఖాండవస్య తదాహే స్వర్గం యేన చ సమాశ్రితాః।
సర్ప సత్రే ప చ యే సర్పాః ఆస్తీకేన చ రక్షితాః॥

మలయే చైవ యేచ సర్పాః కర్కోటక ప్రముఖాశ్చయే।
ధర్మ లోకే చ యే సర్పా వైతరణ్యాం సమాశ్రితాః॥

యే సర్పాః పార్వతీ యేషుదరీ సంధిషు సంస్థితాః।
గ్రామే వాయ దివారణ్యే యే సర్పాః ప్రచరంతిహి॥

పృథివ్యాం చైవ యే సర్ప యే సర్ప బిల సంస్థితాః।
రసాతలే చ యే సర్పాః అనంతాద్యా మహా బలాః।

కపిలే యాశ్చయే సర్పాః మాతృ భక్తి పరాయణాః।
అనంత స్పర్శ రాజశ్చాం పుత్ర పౌత్ర సమన్వితః॥

నాగా యానంత రూపాయ శేషరూప నమోస్తుతే।
సర్ప రూప నమస్తుభ్యం నాగేంద్రాయ నమోనమః॥
శ్రీ నాగ దేవతాభ్యో నమః। ధ్యానం సమర్పయామి॥

**ఆవాహనము :** (కూర్చొని, నాగ దేవతకు- పుష్పముల నర్పించ వలెను.)

శ్లో॥ అత్రాగచ్ఛ మహా నాగ దివ్య రూప కృపాకర
గృహీష్యమత్కృతాం పూజాం చింతితార్థ ప్రదోభవ॥

MOHANPUBLICATIONS.COM



**మంత్రము :**

ఓం సహస్ర శీరుషా పురుషః సహస్రాక్ష స్సహస్ర పాత్ స భూమిం
విశ్వతో వృత్వా అత్యతిష్ఠ ద్దశాంగులమ్॥

ఓం హిరణ్య వర్ణాం హరిణీం సువర్ణ రజత స్రజాం
చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ॥

నాగ దేవతా భ్యోనమః ఆవాహనం సమర్పయామి॥

(మంత్రములు రాని వారు, మంత్రార్థ తెలియని వారు- శ్లోకమును మాత్రమే పఠించి పూజించ వచ్చును. భక్తియే ప్రధానము!)

**సింహాసనము :** (అక్షతలను సమర్పించ వలెను.)

శ్లో॥ ఉరగేంద్ర నమస్తుభ్యంరిరీ ఫణి రత్న విభూషితా
భక్త్యా సమర్పితే తుభ్యం ఆసనం పరికల్ప్యతామ్॥

**మంత్రము :**

ఓం పురుష ఏ వేదగ్ం సర్వం యద్భూతం యచ్చ భవ్యం
ఉతామృతత్వ స్యేశానః యదన్నేనా తిరోహతి॥

ఓం తామ్మ ఆవహ జాత వేదో లక్ష్మీ మనప గామినీం
యస్యాం హిరణ్యం విందేయం గామశ్వం పురుషా నహమ్॥

నాగ దేవతా భ్యోనమః రత్న సింహాసనం సమర్పయామి॥

**పాద్యము :** (కలశము నందలి నీటిని ఉద్ధరిణతో తీసి, స్వామి చూపి, పళ్ళెరములో వదలవలెను.)

శ్లో॥ గంధ పుష్ప సమాయుక్తం నిర్మలం శుద్ధ వారి(ణాం)భిః
పాద్యం గృహాణ దేవేశ నాగరాజ నమోஉస్తుతే॥

**మంత్రము :**

ఓం ఏతా వానస్య మహిమా అతోజ్యా యాగ్ంశ్చ
పురుషః పాదోస్య విశ్వా భూతాని త్రిపాద స్యామృతం దివి॥

ఓం అశ్వ పూర్వాం రథ మధ్యాం హస్తి నాద ప్రబోధినీం। శ్రియం దేవి ముపహ్వయే శ్రీ ర్మాదేవి జుషతామ్॥

నాగ దేవతాభ్యో నమః పాదయోః పాద్యం సమర్పయామి॥

**అర్ఘ్యము :** (పూర్వము వలెనే... ఉద్ధరిణితో- నీటిని వదల వలెను.)

శ్లో॥ గంధాక్షత సమాయుక్తం కుశతోయ సమన్వితం।
పుష్పై శ్చ సహితై రర్ఘ్యం దాస్యామి మణి భూషణ॥

**మంత్రము :**

ఓం త్రిపా దూర్ధ్వ ఉదైత్పురుషః పాదోస్యేహాభవా త్పునః తతో విష్వ వ్యక్రామత్ సాశనా నశనే అభి॥

ఓం కాంసోస్మితాం హిరణ్య ప్రాకార మార్ద్రాం జ్వలంతీం తృప్తాం తర్పయంతీం। పద్మే స్థితాం పద్మ వర్ణాం తామిహో పహ్వయే శ్రియమ్॥
నాగ దేవతాభ్యో నమః హస్తయోః అర్ఘ్యం సమర్పయామి॥

**ఆచమనీయము :-** (పూర్వ ప్రకారము గానే చెయ్యాలి.)

శ్లో॥ గంగా తోయం సమానీతం ఏలా కర్పూర మిశ్రితం
గృహా ణాచమనం దేవ సర్ప రాజ నమోఽస్తుతే॥

**మంత్రము :**

ఓం తస్మా ద్విరాడ జాయత విరాజో అధి పూరుషః
స జాతో అత్య రిచ్యత పశ్చాద్భూమి మథో పురః॥

ఓం చంద్రాం ప్రభాసాం యశసా జ్వలంతీం శ్రియం లోకే దేవ జుష్టా ముదారాం। తాం పద్మినీమీం శరణ మహం ప్రపద్యేఽలక్ష్మీ ర్మే నశ్యతాం త్వాం వృణే॥
నాగ దేవతాభ్యో నమః ముఖే ఆచమనీయం సమర్పయామి.

**మధు పర్కము :-** (పెరుగు, నెయ్యి, తేనెలను కలిపి, అరటితో వుంచి; స్వామికి చూప వలెను.)

MOHANPUBLICATIONS.COM



శ్లో॥ దధ్యాజ్య మధు సంయుక్తం మధురం జీవ కారణం
మధు పర్కం ప్రదాస్యామి భూమీ ధర నమోఽస్తుతే॥

**మంత్రము :**

ఓం యత్పురుషేణ హవిషా దేవాయజ్ఞ మతన్వత
వసంతో అస్యాసీదాజ్యం గ్రీష్మ ఇధ్మ శ్శరద్ధవిః॥

ఓం ఆదిత్య వర్ణే తపసోధి జాతో వనస్పతి స్తవ వృక్షోఽథ బిల్వః తస్య ఫలాని తపసానుదంతు మాయాఽంత రాయాశ్చ బాహ్యా అలక్ష్మీః॥

నాగ దేవతాభ్యో నమః మధు పర్కం సమర్పయామి॥ మధు పర్క ప్రాశ నానంతరం ఆచమనీయం సమర్పయామి॥

**స్నానము :-** (కలశోదకముచే... స్వామికి-స్నానమును గావింప వలెను.)

శ్లో॥ హేమ కుంభ స్థితం తోయం నదీ నద్యైశ్చ గ్రాహితం
స్నానార్థం చ మయాదత్తం గృహాణ పన్నగేశ్వర॥

**మంత్రము :**

ఓం సప్తా స్యాసన్ పరిధయః త్రిస్సప్త సమిధ కృతాః
దేవా యద్యజ్ఞం తన్వానాః అబధ్నన్ పురుషం పశుమ్॥

ఓం ఉపైతు మాం దేవ సఖః కీర్తిశ్చ మణినా సహ ప్రాదు ర్భూతోఽస్మి రాష్ట్రేఽస్మిన్ కీర్తి మృద్ధిం దదాతుమే॥

నాగ దేవతాభ్యో నమః శుద్ధోదక స్నానం సమర్పయామి॥

**పంచామృత స్నానము :** (ఆవు పాలు, ఆవు పెరుగు, ఆవు నెయ్యి, తేనె, శర్కర లేదా ఫలోదకము ఈ ఐదింటిచే... స్వామికి-అభిషేకమును చేయ వలెను.)

**పాలు :** కామధేనో సముద్భూతం తేజో కాంతి వివర్ధనం
బల వీర్య సముత్పన్నం క్షీరం పుష్టికరం శుభమ్॥

మంత్రము :

ఓం ఆప్యాయ స్వస........ సంగథే॥

నాగ ..............నమః క్షీరేణ స్నాపయామి॥

పెరుగు : గవాక్షీర సముద్భూతం వీర్య వృద్ధిశ్చ కారణం
శరశ్చంద్ర నిభం శ్రేష్ఠం దధ్యా మారోగ్య వర్ధనమ్॥

మంత్రము :

ఓం దధిక్రావణ్ణో .......... తారిషత్॥

నాగ.........నమః దధ్నా స్నాపయామి॥

నెయ్యి : దధి గర్భ సముద్భూతం సర్వ యజ్ఞ వివర్ధనం
అగ్ని ప్రీతికరం శ్రేష్ఠం దేవతా హార ముత్తమమ్.

మంత్రము :

ఓం శుక్రమసి జ్యోతిరసి........రశ్మిభిః॥

నాగ దేవతాభ్యో నమః ఆజ్యేన స్నాపయామి॥

తేనె : పుష్ప స్వాదు రసోద్భూతం జీవానాం పుష్టి కారణం।
ఓషధీ సహ గామిన్యాం పృథివ్యా మమృతం మధుమ్॥

మంత్రము :

ఓం మధువాతా ఋతాయతే.......... భవన్తునః॥

నాగ దేవతాభ్యో నమః మధునా స్నాపయామి॥

శర్కర :

శ్లో॥ పర్వత్రైశ్చ సముద్భూతం సర్వ లోక ప్రియావహం।
పంచానా మమృతం శ్రేష్ఠం శర్కరా ప్రియ దర్శినీ॥

మంత్రము :

స్వాదుః పవస్వ .... అదాభ్యః॥

నాగ దేవతాభ్యో నమః శర్కరేణ స్నాపయామి॥

MOHANPUBLICATIONS.COM



ఫలోదకము :

శ్లో॥ నారికేళ సముద్భూతం వియత్త్రేయం ఫలైర్యుతం
దేవానా మభిషేకార్థం ఫలోదకం శుభావహమ్॥

మంత్రము :

యాః ఫలినీర్యా .......... మఞ్చస్త్వగ్ం హసః॥

నాగ దేవతాభ్యో నమః ఫలోదకేన స్నాపయామి॥

శుద్ధోదకము :-

శ్లో॥ పుణ్య జలం సమానీతం హేమ పాత్ర స్థితం శుభం
స్నానం కురుష్వ భగవా న్నాగ దేవ నమోఽస్తుతే॥

మంత్రము : ఓం ఆపోహిష్ఠామ యో భువః తాన ఊర్జే దధాతన మహేరణాయ చక్షసే యోవః శివ తమోరసః తస్య భాజయతే హనః ఉశతీరివ మాతరః తస్మా అరంగ మామవః॥ యస్య క్షయాయ జిన్వథ ఆపో జన యథాచనః॥ నాగ దేవతాభ్యో నమః పంచామృత స్నానా నంతరం శుద్ధోదక స్నానం సమర్పయామి॥ స్నానానంతరం ఆచమనీయం సమర్పయామి॥

వస్త్రము :- (ఎఱుపు రంగుమీద- తెల్ల గదులు గల రెండు వస్త్రములను సమర్పించవలెను.)

శ్లో॥ రక్త శ్వేత మయం వస్త్రం పీతాంబర ద్వయం శుభం
మయాదత్త మిదం దేవ ధార్యతా మురగాధిపా॥

మంత్రము :

ఓం తం యజ్ఞం బర్హిషి ప్రౌక్షన్ పురుషం జాత మగ్రతః
తేన దేవా అయజంత సాధ్యా ఋషయశ్చయే॥

ఓం క్షుత్పిపాసామలాం జ్యేష్ఠా మలక్ష్మీ న్నాశయామ్యహం అభూతి మసమృద్ధిం చ సర్వా న్నిర్ణుదమే గృహాత్॥

నాగ దేవతాభ్యో నమః వస్త్ర యుగ్మం సమర్పయామి॥

**యజ్ఞోపవీతము :** (మూడితోపేన వేసినమూడు పేటలుగల యజ్ఞోప వీతమును సమర్పించ వలెను.)

శ్లో॥ ఉపవీతం సదా శ్రేష్ఠం బ్రహ్మ సూత్రం చ కాంచనం
గృహాణ దేవ సర్వజ్ఞ భక్తానా మభయ ప్రభో॥

**మంత్రము :**

ఓం తస్మా ద్యజ్ఞా త్సర్వ హుతః సంభృతం పృష దాజ్యం పశూగ్
స్తాగ్ శ్చక్రే వాయవ్యాన్ ఆరణ్యాన్ గ్రామ్యాశ్చయే॥

ఓం గంధ ద్వారాం దురాధర్షాం నిత్య పుష్టాం కరీషిణీం ఈశ్వరీగ్ం సర్వ భూతానాం తామిహో పహ్వయే శ్రియమ్॥

నాగ దేవతాభ్యో నమః యజ్ఞోపవీతం సమర్పయామి॥ వస్త్రయజ్ఞోప వీతం ధారణా నంతరం ఆచమనీయం సమర్పయామి॥

**శ్రీ గంధము :-** (స్వామికి- గంధము నలంకరించ వలెను.)

శ్లో॥ కర్పూరాగరు కస్తూరీ రోచనాదిభి రాన్వితాం
శ్రీ గంధం చందనోపేతం ప్రీత్యర్థం ప్రతి గృహ్యతాం॥

**మంత్రము :**

ఓం తస్మా ద్యజ్ఞా త్సర్వ హుతః ఋచ స్సామాని జజ్ఞిరే ఛందాగ్ంసి జజ్ఞిరే తస్మాత్ యజు స్తస్మా దజాయత॥

ఓం మనసః కామ మాకూతిం వాచ స్సత్య మశీ మహి పశూనాగ్ం రూప మన్నస్య మయిశ్రీః శ్రయతాం యశః॥

నాగ దేవతాభ్యో నమః శ్రీగంధం సమర్పయామి.

**అక్షతలు :-** (అక్షతల నర్పించ వలెను.)

శ్లో॥ శాలీ ధాన్య సముద్భూతా నక్షతాన్ తండులా న్శుభాన్
ధారణార్థం మయాదత్తం స్వీకురు ఉరగాధిప॥



**మంత్రము :**

ఓం ఆయనే తే పరాయణే దూర్వారో హన్తు పుష్పిణీః హ్రదాశ్చ పుణ్డరీకాది సముద్రస్య గృహా ఇమే॥

నాగ దేవతాభ్యో నమః అక్షతాన్ సమర్పయామి॥

**ఆభరణములు :-** (స్వామి కాభరణములను గానీ, అక్షతలనుగానీ సమర్పించ వలెను.)

శ్లో॥ కిరీట కేయూర హారై ర్కంకణై ర్మణి కుండలైః
అన్యై రనేక సాహస్రైః దివ్యాభరణ భూషణైః॥
ప్రదాస్యామి మహా బాహో గృహాణ మణి పూజితా॥

**మంత్రము :**

ఓం హిరణ్య రూప స్సహిరణ్య సందృగ పాన్న పాత్సేదు హిరణ్య వర్ణః హిరణ్యయా త్పరి యోనే ర్నిషద్యా హిరణ్య దాత దదత్య న్న మస్మై॥

నాగ దేవతాభ్యో నమః ఆభరణాని సమర్పయామి॥

**పుష్ప మాల :-** (స్వామికి - పుష్పమాలను వేయ వలెను.)

శ్లో॥ వృక్ష సార రసోద్భూతం సర్వ గంధ సమన్వితం
సర్వ పుష్ప సమాకీర్ణం దేహాలంకార శోభనమ్॥
పుష్పమాలాం ప్రదాస్యామి గృహాణ వరదోభవ॥

**మంత్రము :**

ఓం యోపాం పుష్పం వేద పుష్పవాన్ ప్రజావాన్ పశుమాన్ భవతి చన్ద్రమా వా అపాం పుష్పం పుష్పవాన్ ప్రజావాన్ పశుమాన్ భవతి య ఏవం వేదయోపా మాయ తనం వేద ఆయ తనవా న్భవతి॥
నాగ దేవతాభ్యో నమః పుష్ప మాలాం సమర్పయామి॥

# అంగ పూజ

(పుష్పాక్షతలతో ఈ క్రింద తెలిపిన విధముగ స్వామి వారి అవయవము లను పూజించ వలెను.)

| | | |
|---|---|---|
| ఓం విష్ణు పాదాశ్రయాయ నమః | పాదౌ | పూజయామి॥ |
| ఓం అనంతాయ నమః | జంఘే | పూజయామి॥ |
| ఓం తక్షకాయ నమః | జానునీ | పూజయామి॥ |
| ఓం కర్కోటకాయ నమః | ఊరూ | పూజయామి॥ |
| ఓం వాసుకయే నమః | కటిం | పూజయామి॥ |
| ఓం శంఖపాలాయ నమః | నాభిం | పూజయామి॥ |
| ఓం ధనంజయాయ నమః | ఉదరం | పూజయామి॥ |
| ఓం పద్మాయ నమః | హృదయం | పూజయామి॥ |
| ఓం గుళికాయ నమః | బాహూన్ | పూజయామి॥ |
| ఓం శేషాయ నమః | కంఠం | పూజయామి॥ |
| ఓం ఐరావతాయ నమః | ముఖం | పూజయామి॥ |
| ఓం రక్తనేత్రాయ నమః | నేత్రే | పూజయామి॥ |
| ఓం బహుఫణాయ నమః | శిరః | పూజయామి॥ |
| ఓం మణిభూషణాయ నమః | ఫాలం | పూజయామి॥ |
| ఓం సర్ప రాజాయ నమః | సర్వాణ్యంగాని | పూజయామి॥ |

పూర్వోక్త ఏవం గుణవిశేషణ విశిష్టాయాం శుభతిథౌ నాగదేవతా ప్రీతయే అష్టోత్తర శతనామార్చనం కరిష్యే॥ ఇతి సంకల్ప్య॥

MOHANPUBLICATIONS.COM



# అష్టోత్తర శత నామ పూజ

(పుష్పాక్షతలతో... ఈ క్రింది నామములను పఠింపుచు... పూజించ వలెను.)

ఓం అనంతాయ నమః
ఓం ఆదిశేషాయ నమః
ఓం అగదాయ నమః
ఓం అఖిలుర్వీ ధరాయ నమః
ఓం అమిత విక్రమాయ నమః
ఓం అనిమిష పార్చితాయ నమః
ఓం ఆది వంద్యా నివృత్తయే నమః
ఓం అశేష ఫణామణ్డల మణ్డితాయ నమః
ఓం అప్రతిహ తాను గ్రహాదాయినే నమః
ఓం అమితాచారాయ నమః 10
ఓం అఖం డైశ్వర్య సంపన్నాయ నమః
ఓం అమరాధిప స్తుత్యాయ నమః
ఓం అఘోర రూపాయ నమః
ఓం వ్యాళవ్యాయ నమః
ఓం వాసుకయే నమః
ఓం వర ప్రదాయకాయ నమః
ఓం వన చరాయ నమః
ఓం వంశ వర్ధనాయ నమః
ఓం వాసు దేవశ యనాయ నమః
ఓం వట వృక్షాశ్రితాయ నమః 20
ఓం విప్రవేష ధారిణే నమః
ఓం వినాయకో దరబద్ధాయ నమః
ఓం విష్ణు ప్రియాయ నమః
ఓం వేద స్తుత్యాయ నమః
ఓం విహిత ధర్మాయ నమః
ఓం విష ధరాయ నమః
ఓం శేషాయ నమః
ఓం శత్రు సూదనాయ నమః
ఓం శంక రాభరణాయ నమః
ఓం శంఖ పాలాయ నమః 30
ఓం శ్యామ వర్ణాయ నమః
ఓం శంభు ప్రియాయ నమః
ఓం షడా ననాయ నమః
ఓం పంచ శిరసే నమః
ఓం పాప నాశనాయ నమః
ఓం ప్రమథాయ నమః
ఓం ప్రచండాయ నమః
ఓం భక్తి వశ్యాయ నమః
ఓం భక్త రక్షకాయ నమః
ఓం బహు శిరసే నమః 40

ఓం భాగ్య వర్ధనాయ నమః
ఓం భవభీతి హరాయ నమః
ఓం తక్షకాయ నమః
ఓం త్వరిత గమనాయ నమః
ఓం తమో రూపాయ నమః
ఓం దర్వీ కరాయ నమః
ఓం ధరణీ ధరాయ నమః
ఓం కశ్య పాత్మజాయ నమః
ఓం కాల రూపాయ నమః
ఓం యుగాధిపాయ నమః 50
ఓం యుగంధరాయ నమః
ఓం యుక్తా యుక్తాయ నమః
ఓం యుగ్మ శిరసే నమః
ఓం రశ్మి వంతాయ నమః
ఓం రమ్య గాత్రాయ నమః
ఓం కేశవ ప్రియాయ నమః
ఓం విశ్వంభరధరాయ నమః
ఓం ఆదిత్య మర్దనాయ నమః
ఓం సర్వ పూజ్యాయ నమః
ఓం సర్వాధారాయ నమః 60

ఓం నిరాశాయ నమః
ఓం నిరంజనాయ నమః
ఓం ఐరావతాయ నమః
ఓం శరణ్యాయ నమః
ఓం సర్వ దాయకాయ నమః
ఓం ధనంజయాయ నమః
ఓం లోక త్రయాధీశాయ నమః
ఓం శివాయ నమః
ఓం వేద వేద్యాయ నమః
ఓం పూర్ణాయ నమః 70
ఓం పుణ్యాయ నమః
ఓం పుణ్య కీర్తయే నమః
ఓం పరేశాయ నమః
ఓం పారగాయ నమః
ఓం నిష్కళాయ నమః
ఓం వర ప్రదాయ నమః
ఓం కర్కోట కాయ నమః
ఓం శ్రేష్ఠాయ నమః
ఓం శాంతాయ నమః
ఓం దాంతాయ నమః 80

MOHANPUBLICATIONS.COM



ఓం జిత క్రోధాయ నమః
ఓం జీవాయ నమః
ఓం జయదాయ నమః
ఓం ధనంజయాయ నమః
ఓం జన ప్రియాయ నమః
ఓం విశ్వ రూపాయ నమః
ఓం విధి స్తుతాయ నమః
ఓం విధీంద్రశివసంస్తుత్యాయ నమః
ఓం శ్రేయః ప్రదాయ నమః
ఓం ప్రాణదాయ నమః
ఓం అవ్యక్తాయ నమః 90
ఓం వ్యక్త రూపాయ నమః
ఓం తమో హరాయ నమః
ఓం యోగీశాయ నమః
ఓం కల్యాణాయ నమః

ఓం బాలాయ నమః
ఓం బ్రహ్మ చారిణే నమః
ఓం వటు రూపాయ నమః
ఓం రక్తాంగాయ నమః
ఓం శంకరా నంద కరాయ నమః
ఓం విష్ణు తల్పాయ నమః 100
ఓం గుప్తాయ నమః
ఓం గుప్త తరాయ నమః
ఓం రక్త వస్త్రాయ నమః
ఓం రక్త భూషాయ నమః
ఓం కద్రువా సంభూతాయ నమః
ఓం అధార పీఠ పతికాయ నమః
ఓం సుముఖా ద్వార మధ్యగాయ నమః
ఓం ఫణి రత్న విభూషణాయ నమః
ఓం నాగేంద్రాయ నమః

**ధూపము** :- (స్వామి వారికి- సాంబ్రాణి- గుగ్గిలాదుల ధూపమును వేయవలెను.)

శ్లో॥ గుగ్గులం చందనై ర్యుక్తం దశాంగం సహ మిశ్రితం।
ధూపం దాస్యామి సర్వేశ మహా నాగ నమో౽స్తుతే॥

**మంత్రము :**

ఓం యత్పురుషం వ్యదధుః కతిధావ్య కల్పయన్
ముఖం కిమస్య కౌ బాహూ కా ఊరూ పాదా ఉచ్యతే॥
ఓం కర్దమే న ప్రజా భూతా మయి సంభవ కర్దమ

శ్రియం వాసయమే కులే మాతరం పద్మ మాలినీమ్॥

నాగ దేవతాభ్యో నమః ధూప మాఘ్రాప యామి॥

**దీపము :-** (ఐదు వత్తులను నేతితో తడిపి, వెలిగించి; స్వామికి చూప వలెను.)

శ్లో॥ ఘృతవర్తి సమాయుక్తం పంచజ్యోతి సమన్వితం।
సర్వ మంగళ మాంగల్యం దీపం దర్శయతే ప్రభో॥

**మంత్రము :**

ఓం బ్రాహ్మణోస్య ముఖామాసీత్ బాహూ రాజన్యః కృతః
ఊరూ తదస్య యద్వైశ్యః పద్భ్యాగ్ం శూద్రో అజాయత॥

ఓం ఆపః స్రజంతు స్నిగ్ధాని చిక్లీత వసమే గృహేని చ దేవీం మాతరం శ్రియం వాసయమే కులే॥

నాగ దేవతాభ్యో నమః దీపం దర్శయామి॥ ధూప దీపా నంతరం ఆచమనీయం సమర్పయామి॥

**నైవేద్యము :** (పండ్లు, పాలు, వడ పప్పు, పొంగలి మొ॥గు వాటిని- స్వామికి నివేదనము చేయ వలెను.)

శ్లో॥ రంభా ఫలం ఘృతం క్షీరం ముద్గ సూప సమన్వితం।
భక్ష్యం చ పాయసం భోజ్యం నైవేద్యం ప్రతి గృహ్యతామ్॥

**మంత్రము :**

ఓం చన్ద్రమా మనసో జాతః చక్షోః సూర్యో అజా యత
ముఖా దింద్ర శ్చాగ్నిశ్చ ప్రాణా ద్వాయు రజాయత॥

ఓం ఆర్ద్రాం పుష్కరిణీం పుష్టిం పింగళాం పద్మ మాలినీం చన్ద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మ ఆవహ॥

నాగ దేవతాభ్యో నమః నారికేళ రంభా ఫల గోక్షీర పాయసాది సహిత నానావిధ భక్ష్య భోజ్యాని నివేదయామి. అమృతమస్తు॥



స్వాహా॥ ఓం ఉదానాయ స్వాహా॥ ఓం సమానాయ స్వాహా॥ ఓం బ్రహ్మణే స్వాహా॥

మధ్యే మధ్యే పానీయం సమర్పయామి॥ అమృతా పిధానమసి ఉత్తరాపోశనం సమర్పయామి॥ హస్తౌ పాదౌ ప్రక్షాళయామి॥ ఆచమనీయం సమర్పయామి॥

**తాంబూలము :** (తొమ్మిది తమలపాకులలో... సుగంధ ద్రవ్యములను, వక్కలను, సున్నమును పెట్టి; స్వామికి- తాంబూలమును సమర్పించ వలెను.)

శ్లో॥ ఏలా లవంగ సంయుక్తం నాగవల్లీ దళై ర్యుతం।
ముక్తా చూర్ణ సమాసీతం తాంబూలం ప్రతి గృహ్యతామ్॥

**మంత్రము :**

ఓం నాభ్యా ఆసీ దంతరిక్షం శీర్ష్ణో ద్యౌ సమవర్తత పద్భ్యాం భూమి ర్దిశ శ్శ్రోత్రాత్ తథా లోకాగ్ం అకల్పయన్॥

ఓం ఆర్ద్రాం పుష్కరిణీం పుష్టిం సువర్ణాం హేమ మాలినీం సూర్యాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ॥

నాగ దేవతాభ్యో నమః తాంబూలం సమర్పయామి॥ తాంబూల చర్వణానంతరం ఆచమనీయం సమర్పయామి॥

**కర్పూర హారతి :** (స్వామికి- కర్పూర హారతి నివ్వ వలెను.)

శ్లో॥ మంగళం నాగ రాజాయ మంగళం శివ భూషణే।
మంగళం సర్ప దేవాయ అష్ట నాగాయ మంగళమ్॥
కర్పూర కాంతి కలితం స్వర్ణ వర్ణ సమ ప్రభమ్।
అనంత శిరసే తుభ్యం నీరాజనం సమర్ప్యతామ్॥

**మంత్రము :**

ఓం వేదాహమేతం పురుషం మహాన్తం ఆదిత్య వర్ణం తమస స్తుపారే సర్వాణి రూపాణి విచిత్య ధీరః నామాని కృత్వాభివదన్ యదాస్తే॥

MOHANPUBLICATIONS.COM

ఓం తాం మ ఆవహ జాతవేదో లక్ష్మీ మనపగామినీం యస్యాం హిరణ్యం ప్రభూతం గావో దాస్యోశ్వాన్ విన్దేయం పురుషానహమ్॥

నాగ దేవతాభ్యో నమః కర్పూర మంగళ నీరాజనం దర్శయామి। నీరాజ నానంతరం ఆచమనీయం సమర్పయామి॥

## మంత్ర పుష్పము

(దోసిలితో-పుష్పములను, దక్షిణను గైకొని: లేచి నిలబడి: ఈ క్రింది మంత్ర-శ్లోకములను పఠించి, స్వామి పాదముల కర్పించ వలెను.)

శ్లో॥ వేద రూపం మహా పుష్పం సర్వ వేద సముద్భవం।
సర్వ శాస్త్ర దళోపేతం ధర్మ కేసర సంయుతమ్॥
మంత్ర గంధ సమాయుక్తం యంత్ర కాంతి సమప్రభం।
తంత్ర సార రసాపూరం మంత్ర పుష్ప మిదం ప్రభో॥

**మంత్రము :**

ఓం ధాతా పురస్తాద్య ముదాజహార శక్రః ప్రవిద్వాన్ ప్రదిశశ్చ తస్రః త్వ మేవం విద్వా నమృత ఇహ భవతి నాన్య పంథా అయనాయ విద్యతే॥

ఓం సక్తు మివ తితఉనా పునంతో యత్ర ధీరా మనసా వాచ మక్రత అత్రా సఖాయ స్సఖ్యా నజానతే భద్రైషాం లక్ష్మీ ర్నిహితాధి వాచి॥

ఓం సహస్ర శీర్షం దేవం విశ్వాక్షం విశ్వ శంభువం॥ విశ్వ న్నారాయణం దేవ మక్షరం పరమం పదం। విశ్వతః పరమా న్నిత్యం విశ్వ న్నారాయణగ్ం హరిం॥ విశ్వ మే వేదం పురుష స్తద్విశ్వ ముప జీవతి। పతిం విశ్వ స్యాత్మేశ్వరగ్ం శాశ్వతగ్ం శివ మచ్యుతం॥ నారాయణం మహా జ్ఞేయం విశ్వాత్మానం పరాయణం। నారాయణ పరో జ్యోతి రాత్మా నారాయణః పరః। నారాయణ పరం బ్రహ్మ తత్త్వం నారాయణః పరః। నారాయణ పరోధ్యాతా ధ్యానం నారాయణః పరః॥ యచ్చకించి జ్జగ త్సర్వం



దృశ్యతే శ్రూయతే పివా। అంత ర్బ హిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణ స్థితః॥

అనంత మవ్యయం కవిగ్ం సముద్రేం తం విశ్వ శంభువం। పద్మ కోశ ప్రతీకాశగ్ం హృదయం చాప్యధో ముఖం। అధో నిష్ట్యా వితస్త్యాం తే నాభ్యా ముపరి తిష్ఠతి। జ్వాల మాలా కులం భాతి విశ్వ స్యాయతనం మహత్। సంతతగ్ం శిలా భిస్తులం (భ) పత్యా కోశ సన్నిభం। తస్యాం తే సుషిరగ్ం సూక్ష్మం తస్మిన్ సర్వం ప్రతిష్ఠితమ్॥

తస్య మధ్యే మహా నగ్ని ర్విశ్వార్చి ర్విశ్వతో ముఖః। సోగ్రభు గ్విభజం తిష్ఠ న్నాహార మజరః కవిః। తిర్య గూర్ధ్వ మధ శ్శాయీ రశ్మయ స్తస్య సంతతా। సంతాప యతి స్వం దేహ మాపాద తల మస్తకః। తస్య మధ్యే వహ్ని శిఖా అణీయోర్ధ్వా వ్యవస్థితః। నీల తోయద మధ్యస్థా ద్విద్యు ల్లేఖేవ భాస్వరా। నీవార శూక వత్తన్వీ పీతా భాస్వ త్యణూపమా। తస్యాశ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః। స బ్రహ్మ స శివ స్సహరి స్సేంద్ర స్సోక్షరః పరమ స్స్వరాట్॥

రాజాధి రాజాయ ప్రసహ్య సాహినే। నమో వయం వైశ్రవణాయ కుర్మహే స మే కామాన్ కామ కామాయ మహ్యం। కామేశ్వరో వైశ్రవణో దదాతు కుబేరాయ వైశ్రవణాయ మహా రాజాయ నమః॥

ఓం తద్బ్రహ్మ ఓం తద్వాయుః ఓం తదాత్మా ఓం తత్సత్యం ఓం తత్సర్వం ఓం తత్పురో ర్నమః అంత శ్చరతి భూతేషు గుహాయాం విశ్వ మూర్తిషు। త్వం యజ్ఞస్త్వం వషట్కారస్త్వం మింద్రస్త్వగ్ం రుద్రస్త్వం విష్ణుస్త్వం బ్రహ్మత్వం ప్రజా పతిః। త్వం తదాప ఆపో జ్యోతీ రసో- మృతం బ్రహ్మ భూర్భువ స్సువరోం ఓమ్॥

నాగ రాజాయ విద్మహే పృథ్వీ ధరాయ ధీమహి తన్నో సర్పః ప్రచోదయాత్॥

నాగ దేవతాభ్యో నమః సువర్ణ దివ్య మంత్ర పుష్పం సమర్పయామి॥

MOHANPUBLICATIONS.COM

**ప్రదక్షిణ నమస్కారము :** (స్వామికి ముమ్మారులు ప్రదక్షిణములను చేసి, సాష్టాంగ నమస్కారమును చేయ వలెను.)

శ్లో॥ యానికాని చ పాపాని జన్మాంతర కృతాని చ।
తానితాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే॥

పాపోఽహం పాప కర్మాహం పాపాత్మా పాప సంభవ।
త్రాహిమాం కృపయా దేవ శరణాగత వత్సల॥

అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ।
తస్మాత్కారుణ్య భావేన రక్షరక్ష అహీశ్వరా॥

**మంత్రపుష్పం :**

ఓం నమో అస్తు సర్పేభ్యో నమః యేకేచ పృథివీ మను యే అంతరిక్షే యే దివి తేభ్యః స్సర్పేభ్యో నమః॥

నాగదేవతాభ్యో నమః॥ ఆత్మ ప్రదక్షిణ నమస్కారం సమర్పయామి॥

**అర్ఘ్య ప్రదానము :** (ఈ క్రింది మంత్ర-శ్లోకముల నుచ్ఛరింపుచూ గంధ పుష్పాక్షత సహితముగా... కలశము లోని జలములను- స్వామికి చూపి, పళ్ళెరము నందు నాలుగు పర్యాయములు వదల వలెను.)

శ్లో॥ బ్రహ్మ లోకే చ యే సర్పాః వాసుకి ప్రముఖా శ్శుభా॥
నమో స్తుతేభ్యః సర్పేభ్యః ప్రసన్నా సంతుతే మమ॥
నాగ దేవతాభ్యో నమః ఇద మర్ఘ్యం సమర్పయామి॥

శ్లో॥ కపిలే యాశ్చయే సర్పా: మాతృ భక్తి పరాయణా॥
నమో స్తుతేభ్యః సర్పేభ్యః ప్రసన్నా సంతుతే మమ॥
నాగ దేవతాభ్యో నమః। ఇద మర్ఘ్యం సమర్పయామి॥

శ్లో॥ అనంత స్సర్ప రాజత్వం పుత్ర పౌత్ర ప్రవర్ధనం।
అపుత్రస్య చ యే పుత్ర గృహాణార్ఘ్యం నమోస్తుతే॥
నాగ దేవతాభ్యో నమః ఇద మర్ఘ్యం సమర్పయామి॥



శ్లో॥ సర్ప వంశ సముద్భూతా తక్షకా ధన్యత స్సర్వః।
మయా సమర్పితా మర్ఘ్యం గృహ్ణాన్తు సర్పదేవతాః॥
నాగ దేవతాభ్యో నమః ఇద మర్ఘ్యం సమర్పయామి॥

**ఉపచార పూజ :** (స్వామిమీద- పుష్పాక్షతలను చల్ల వలెను.)

నాగ దేవతాభ్యో నమః॥ ఛత్రం ధారయామి॥ చామరం వీజయామి। అశ్వానారోహయామి। గజానారోహయామి। ఆందోళికా న్నావాహయామి॥ నృత్యం దర్శయామి। గీతం శ్రావయామి। సమస్త దేవోపచార। రాజోపచార। భక్త్యోపచార పూజాం సమర్పయామి॥

**ధారాపాత్రము :-** (పుష్పాక్షతలలో గూడిన జలములను గైకొని, మంత్రోచ్చారణ మును గావించి; స్వామికి చూపి, పళ్ళెరములో వదలవలెను.)

శ్లో॥ యస్య స్మృత్యాచ నామోక్త్యా తపః పూజా క్రియాదిషు।
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వందేత్వ మచ్యుతమ్॥

మంత్ర హీనం క్రియా హీనం భక్తి హీనం అహీశ్వరా।
యత్పూజితం మయాదేవ పరిపూర్ణ తదస్తుతే॥

అనయా పురుష సూక్త శ్రీ సూక్త విధానేన కల్పోక్త ప్రకారేణ ధ్యానా వాహన పూర్వక యథాశక్తి షోడశోపచార పూజయా భగవాన్ సర్వ సర్వాత్మకః శ్రీ నాగ దేవతా సుప్రీత స్సుప్రసన్నో వరదో భవతు॥

**ప్రార్థన :-** (లేచి స్వామికి నమస్కరించ వలెను.)

శ్లో॥ యావ చ్చంద్రావనీ సూర్యస్తి ష్ఠంత్యప్రతి మాతినః।
తావత్వయాత్ర దేవేశ స్థేయం భక్త్యాను కంపయా॥

యోదేవ స్సర్వ భూతానాం ఆత్మాహ్యారాధ ఏవ చ।
గుణాతీతో గుణాత్మా చ సమే నాగ ప్రసీదతు॥

నాగ రాజ మహా దేవ కృపయా భక్త వత్సల।
అభీష్టం దేహిమే దేవ సర్ప రూప నమోస్తుతే॥

MOHANPUBLICATIONS.COM

నాగాధిప నమస్తేఽస్తు సర్వారిష్ట వినాశన।
వంఛాత్వం శమయ దేవ వాంఛితార్థాన్ ప్రయచ్ఛమే॥

త్రాహి త్రాహి మహా భోగిన్ సర్పోపద్రవ దుఃఖితః।
సంతతిం దేహిమే పుణ్యాం నిర్దుష్టాం దీర్ఘ దేహినీమ్॥

ప్రపన్నం పాహిమాం భక్త్యా కృపాళో దీన వత్సల।
జ్ఞానతోఽజ్ఞానతో వాపి కృత స్పర్శ వధో మయా॥

జన్మాంతరే తథా తస్మిన్ మత్పూర్వై రథవా విభో।
తత్పాపం నాశయ క్షిప్రం అపరాధం క్షమస్వమే॥

నమోఽస్తు సర్వదే తుభ్యం త్రాహిమాం విషసర్పక।
సర్పాప సర్ప భద్రం తే దూరం గచ్ఛ మహా యశా॥

MOHANPUBLICATIONS.COM

కాయేన వాచా మన సేంద్రియైర్వా
బుద్ధ్యాత్మనా వా ప్రకృతే స్వభావాత్
కరోమి యద్య త్సకలం పరస్మై
శ్రీ మన్నారాయణా యేతి సమర్పయామి॥ హరిః ఓమ్॥

(ప్రార్థనను చేసిన తరువాత... స్వామికి పూజలో సమర్పించిన అక్షత లను, పుష్పములు శిరమున ధరించి, తీర్థ ప్రసాదములను గైకొన వలెను.)

## వల్మీక (పుట్ట) పూజ

స్త్రీలు-తమ అభీష్టములసిద్ధి కొఱకు... నాగ దేవతను పూజించుట తరతరములుగా వస్తున్న సాంప్రదాయము! కొన్ని ప్రాంతముల యందు... పుట్ట వద్దకు వెళ్ళి; ఆ పుట్టలో-పాలనుపోసి, నాగ రాజును పూజించుట ఆచార ముగా వున్నది. దీనినే... గ్రామ్య భాషలో- "పుట్టకు పని యెత్తుట" అని పిలుస్తుంటారు.



స్త్రీలు తమకు వీలు యుండిన కాలము నందు, శుభమైన ఆది వారము నాడే కార్యక్రమమును ప్రారంభించి; వరుసగా... తొమ్మిది వారములు గానీ లేదా ఇరవై ఒక్క వారములు గానీ ఈ కార్యక్రమమును జరుపు తుంటారు.

ప్రారంభించినది మొదలు... అన్ని వారములు-పూర్తి అయ్యే వరకు... శౌచ నియమ-నిష్ఠలను కలిగి వుండ వలెను. ప్రతి దినము... ఒకే పూట సాత్త్వి కాహారమును భుజించుచు, బ్రహ్మచర్యము గల వారై క్రిందపరుండుట వంటి నియమములు అన్నీ సరిగా పాటించ వలెను. ఆది వారముల యందు శిరః స్నానమును గావించి, పూర్తి ఉపవాసమును చెయ్య వలెను.

ప్రారంభ ఆది వారము రోజున... సూర్యోదయమునకు చాల ముందు గానే లేచి, శిరః స్నానమును గావించి; దీక్షా వస్త్రములను ధరించి, పుట్ట వద్దకు వెళ్ళి, స్థల శుద్ధిని చేసిన పిమ్మట పసుపు నీటితో-పుట్టను అభిషేకించ వలెను. (కొందరు 5 లేదా 3 కడవల నీటిని పుట్టపై చల్లెదరు.)

ఆ తరువాత... పుట్ట మీద బియ్యపు పిండి, పసుపు-కుంకుమలను చల్లి; పుష్పములచే అలంకరించి, దీపారాధనమును చేసి; బియ్యపు పిండిని, బెల్లమును కలిపి; పాము ఆకారమును చేసి, ఆ పుట్టపైన పెట్టి, ప్రాణ ప్రతిష్ఠను గావించి; పూజను జరపాలి.

ప్రదక్షిణా సమయములో... పుట్టకు 108 లేదా 24 ప్రదక్షిణములను గావించి; పుట్ట యొక్క కోవలలో(రంధ్రములలో)... చలిమిడిని, అరటి పండు గుజ్జును, ఆవు పాలను... పొయ్యాలి.

ఆ తరువాత... నాగ దేవతను ప్రార్థించి, పుట్టపై నున్న కుంకుమను-మట్టితో సహా గైకొని; నుదుటను, కంఠము నందును పెట్టుకొని; కొంత గర్భము నకు రాసుకొని, ఇంటికి రావలెను.

ఈ కార్యక్రమ మంతయును... సూర్యోదయమునకు ముందు గానే జరుపుతూ వుండుట ఆచారముగా నున్నది. ఐతే... సూర్యోదయము నకు పూర్వమే ప్రారంభించుట మాత్రము ముఖ్యము! ముగింపు-ఉదయా నంతర మందైనను ఫరవా లేదు.

ప్రతి ఆది వారము నాడు ఈ ప్రకారము గానే చేసి, చివరి వారము నాడు... ఇంటిలో వెండి లేదా బంగారు నాగ ప్రతిమ-యథావిధిగా పూజనుచేసి,

దానిని బ్రాహ్మణునికి దాన మివ్వ వలెను. ఆ తరువాత.. అన్న దానమును గావించి, ఉద్యాపనమును పూర్తి చేయ వలెను.

ఈ విధముగా... వ్రతమును పూర్తి గావించిన వారికి కోరిన కోరికలు నెరవేర గలవు. (వల్మీక పూజ యందు కూడ నాగ పూజా విధానము ప్రకారమే... పూజాదులను నిర్వర్తించ వలెను.)

## సర్ప సూక్తము

ఓం ఆమీవహా వాస్తోష్పతే విశ్వ రూపాణ్యా విశన్ సుఖా సుశేవ ఏ దినః॥
యదర్జున సారమే యదతః పిశంగ యచ్ఛసే। వీవ భ్రాజంత
ఋష్టయ ఉపస్రక్వేషు బప్సతో నిషుస్వప॥

స్తేనం రాయ సారమేయ తస్కరం వా పునస్సర స్తోత్రూ
నింద్రస్య రాయసిక్ మస్మా స్మధ్యునాయసే నిషుస్వప॥

త్వం సూకరస్య దర్దర్తు సూకరః స్తోత్రూ నిన్ద్రస్య
రాయసికీ మస్మా స్మధ్యునా యసే నిషుస్వప॥

సస్తు మాతా సస్తు పితా సస్తుశ్వా సస్తు విశ్పతిః
ససన్తు సర్వే జ్ఞాతయ స్సస్త్వయ మభితో జనః॥

య ఆస్తేయశ్చ చరతి యశ్చ పశ్యతినో కనః
తేషాం సంహన్మో అక్షాణి యథేదం హర్మ్యం తథా॥

సహస్ర శృఙ్గో వృషభో య స్సముద్రా దువాచరత్
తేనా సహ స్యేనావయం నిజాన్ స్వాపయామసి॥

ప్రోష్ఠేశ యా వహ్యేశ యా నారీ ర్యాస్తల్ప శీవరీః
స్త్రియో యాః పుణ్య గన్ధాస్తా స్సర్వాః స్వాపయామసి॥



### ఫలశ్రుతిమ్ :-

స్వప్న స్వప్నాధి కరణే సర్వం నిష్వాపయా పునః
ఆ సూర్య మన్యా స్స్వాపయా వ్యుష్టం జాగ్రియాదహమ్॥

అజగరో నామ సర్ప స్సర్పిర విషో మహాన్
తస్మిన్హి సర్ప సుధిత స్తేనత్వా స్వాపయామసి॥

సర్ప స్సర్పో అజగర స్సర్పిర విషో మహాన్
తస్య సర్పా త్సింధవ స్తస్యగా మహీమహీ॥

కాళికో నామ సర్పో నవ నాగ సహస్ర బలః
యమున హ్రదే హసో జాతో యో నారాయణ వాహనః॥

యది కాళిక దూతస్య యదికాః కాళికా ద్భయాత్
జన్మ భూమిం మతి క్రాన్తో నిర్విషో యాతి కాళికః॥

ఆయాహీన్ద్ర పతి భరితి తేభిర్యజ్ఞ మిమంనో
భాగధేయం జుషస్వః తృప్తాం జూహా ర్మాతుల స్యేవ
యోషా భాగస్తే పైతృష్వ సేయా వపామి॥

యశస్కరం బలవంతం ప్రభుత్వం తమేవ రాజాధి పతిర్బ
భూవః సంకీర్ణ నాగాశ్వ పతి ర్నరాణాం సుమంగల్యం
సతతం దీర్ఘ మాయుః॥

కర్కోటకో నామ సర్పో యో దృష్టి విష ఉచ్యతే
తస్య సర్పస్య సర్పత్వం తస్మై సర్ప నమోస్తుతే॥

నమో అస్తు సర్పేభ్యో యేకేచ పృథివీ మను
యే అంతరిక్షే యే దివితేభ్యస్స ర్పేభ్యో నమః॥

యా ఇషవో యాతు ధానానాం యేవా వనస్పతీం అను
యేవా వటేషు శేరతే తేభ్య స్సర్పేభ్యో నమః॥

MOHANPUBLICATIONS.COM

యేదో రోచనే దివో యేవా సూర్యస్య రశ్మిషు
యేషామ ప్సుష దక్కృతం తేభ్య స్సర్పేభ్యో నమః॥

సర్పడాయైనమః॥ ప్రాతర్న ర్మదాయై నమోనిశి।
నమోస్తు సర్మదే తుభ్యం త్రాహిమాం విష సర్పత
సర్పాప సర్ప భద్రం తే దూరం గచ్ఛ మహా యశాః॥

జనమేజయ(స్య) యాగాంతే ఆస్తీక వచనం శ్రుణు
ఆస్తీక వచనం శ్రుత్వా య స్సర్పో నని వర్తతే॥
శతాధా భిద్యతే మూర్ధ్నా గిర వృక్ష హతే యథా॥

అగస్త్యం మాధవం చైవ ముచికుందం మహామునిం
కపిలం మాస్తికం చైవ పంచైతాని స్మరేన్నిశి॥

జరత్కారో జలత్కార్వ ఆస్తీకః పన్నమేవ చ
ఆస్తీక సత్య సంధూమాం పన్నగేభ్యోహి రక్షతు॥
పన్నగేభ్యోహి రక్షత్వం నమ ఇతి॥

## శ్రీ కృష్ణ స్తుతి

కస్తూరీ తిలకం లలాట ఫలకే వక్ష స్థలే కౌస్తుభం
నాసాగ్రే నవ మౌక్తికం కర తలే వేణుం కరే కంకణమ్
సర్వాంగే హరి చంధనం చ కలయన్ కంఠే చ ముక్తావళిం
గోపస్త్రీ పరివేష్టితో విజయతే గోపాల చూడా మణిః
ఆదౌ దేవకిదేవి గర్భ జననం గోపీ గృహే వర్ధనం
మాయా పూతన జీవితాప హరణం గోవర్ధ నోద్ధారణం
కంస చ్ఛేదన కౌరవాది హననం కుంతీ సుతాన్ పాలనం
ఏతద్భాగవతం పురాణ కథితం శ్రీ కృష్ణ లీలామృతమ్॥



# జాతకము నందు సర్పగండము

1] రాహు-కేతువులు - 'సర్ప గండము'లకు కేంద్ర బిందువులుగా యుండ గలరు. దీనికి కారణము... వీరు- సర్ప దేహులుగా నుండుటయే! రాహువుకు- శిరము దక్క... మిగిలిన దేహ మంతయునూ 'సర్పాకృతి' నందే యుండ గలదు. కేతువుకు- దేహము దక్క... మిగిలిన శిరము మాత్రము సర్పాకృతిలో యుంటుంది.

2] జ్యోతిష శాస్త్ర రీత్యా... జాతకుని 'జాతక యంత్ర'కు- శుభ గ్రహముల వీక్షణము లోపించి; కేతు గ్రహమునకు- లగ్నాధిపతి లేదా పంచమాధి పతి తోటి సంయోగములు ప్రాప్తించి నపుడు... ఆ జాతకునికి- 'సర్ప గండము' తప్పదు. కావున... పండితులను సంప్రదించి, నివారణోపాయములను పొంద వలెను.

3] ఒక జాతకుడు- 'పాము కాటు'చేత 'మరణించుట'కు ముఖ్య కారకుడు కేతువు! కావున... సర్ప గండము వున్న వారు- కేతువునకు పూజాదికములను నిర్వహించిన... మేలు కలుగును.

4] జాతకుడు- దేవతా సంబంధమైన సర్పము చేత... మృతి నందుటయును కేతు గ్రహ దోషము వలననే జరుగుతుంది. కనుక... ఈ విధమైన దోషములు యున్నవారు- జ్యోతిశ్శాస్త్ర వేత్తల సలహాలను పాటింప వలెను.

5] ఒక జాతకము నందు... సర్ప గ్రహ మైన 'రాహువు'- నాలుగవ స్థానము నందు యున్న ఎడల... పుట్టిన పిల్లలకు- అరిష్టములు ప్రాప్తింప గలవు. కావున... శాంతి కర్మలను నిర్వహింప వలెను.

6] 'సర్ప దోషము'లు యున్న జాతకులు- 'శివాలయము'ల యందున... విధి పూర్వకముగా 'నాగ విగ్రహము'లను- ప్రతిష్ఠించిన ఎడల... దోషములు యంతరించి, శుభములను బడయ గలరు.

# కాల సర్ప దోషములు

7] కాల సర్పదోషము- ఆయా గ్రహస్థితులను బట్టి... పలు తెరగులుగా యుండ గలదు. (అ) సవ్య కాల సర్ప దోషము, (ఆ) అప సవ్య కాల సర్ప దోషము, (ఇ) లగ్న కాల సర్ప దోషము, (ఈ) లగ్న-లగ్న అప సవ్య కాల సర్ప దోషము, (ఉ) మిశ్రమ కాల సర్ప దోషము మున్నగునవి.

MOHANPUBLICATIONS.COM

8] ఒక జాతకుని జన్మ చక్రము నందు... పై భాగములో- రాహు గ్రహము, క్రింది భాగములో- కేతు గ్రహము స్థితి పొంది యుండగా; ఈ రెండు గ్రహములకు మధ్య స్థానముల యందునే- అన్ని గ్రహములు నెలకొని యున్నప్పుడు... "సవ్య కాల సర్ప దోషము" యనునది ఆ జాతకునికి సంప్రాప్తము యగును.

9] పై నున్న జాతక యోగమునకు విరుద్ధముగా... లగ్న స్థానము నందు- కేతువు యుండి, అష్టమ స్థానము నందు- రాహువు యుండి; ఈ యిరువురికి- మధ్య స్థానముల యందు ఏదేని ఏడు గ్రహములు స్థితి పొంది యుండిన యెడల... "అప సవ్య కాల సర్ప దోషము" యనునది ప్రాప్తించ గలదు.

10] పైన చెప్పిన గ్రహ యోగముల యందు... రాహు-కేతువులకు- మధ్య స్థానముల యందున... ఒక గ్రహము గానీ, లగ్నాధిపతి యైన గ్రహము గానీ లేని యెడల... "కాల సర్ప దోషము" యనునది "తన తీవ్ర ప్రభావమును చూప జాలదు" యని కొన్ని సిద్ధాంత గ్రంథముల ద్వారా తెలియు చున్నది. అయినా... సదరు జాతకులు- జ్యోతిష పండితులను సంప్రదించి, దోష ప్రభావమును తగ్గించు పూజాదికముల నొనర్చ వలెను.

MOHANPUBLICATIONS.COM

11] "కాల సర్ప దోషము... కొన్ని సంవత్సరముల వరకే యుండును" యని కొన్ని గ్రంథముల యందు వ్రాసి యున్నప్పటికీ... దీనిని ప్రమాణముగా తీసికొన రాదు. ఈ దోషము- 'వంశానుగతము'గా... కొన్ని 'జన్మల పర్యంతము' గూడ యుండ వచ్చును. కావున... నిష్ణాతులైన జ్యోతిశ్శాస్త్ర వేత్తల పర్యవేక్షణ యందు- 'జాతక చక్రము'ను కూలంకషముగా పరిశీలించ వలెను.

12] తన జాతకము నందలి 'కాల సర్ప దోషము'- తాను ఆచరించు కర్మల ద్వారా గాకుండ... గత జన్మల యందు తన వంశీకులు చేసిన పలు కర్మల వలన గూడ ప్రాప్తించ గలదు.

13] గజ, తురంగ, గజ కేసరీ యోగములు వంటివి- జాతక చక్రము నందు యున్ననూ... 'అప సవ్య కాల సర్ప దోషము' వలన- పై యోగములు భంగ మొంద గలవు.

14] రాజ యోగము, మాలికా యోగము వంటివి 'సవ్య కాల సర్ప దోషము' వలన తప్పి పోవును.

15] లగ్నాధి పతి లేదా రాజ్యాధి పతి యైన గ్రహము- రాహు-కేతు గ్రహముల (కాల సర్ప దోషము) బారిన పడిన యెడల... ఆ జాతకుడు- వృత్తి-ఉద్యోగముల



లేని 'దురదృష్ట వంతుడు'గా గానీ, దీర్ఘ వ్యాధులతో అలమటించు వానిగా గానీ లేదా ఈ రెండు 'దుర్యోగము'ల తో పలు బాధల నొందు వానిగా గానీ యుండ గలడు. మిగతా గ్రహ స్థానములను బట్టి... ఫలితములు యుండ గలవు.

16] అజగర సర్పము (కొండ చిలువ) వలన మృతి గలుగుటకు కారణము- కేతు గ్రహ వక్ర దృష్టి!

# అను బంధము
# సర్ప (రాహు-కేతు) గ్రహముల
# జాతక ఫలితములు

## సర్ప గ్రహములు-జన్మ లగ్న స్థాన ఫలితములు

1] జన్మ లగ్నము నందు- సర్ప గ్రహ మైనట్టి 'రాహువు' యున్న యెడల... దేహ చర్మము- కృష్ణ (నీలి) వర్ణములో నుండ గలదు. కొంతమందికి- కురూపు లుండ వచ్చును. ఇంకొంత మందికి- గోళ్ళు పొట్టిగా యుండ వచ్చును. మరి కొంత మందికి- అనారోగ్యములు ఏర్పడ వచ్చును. కొందరికి- 'మలిన వస్త్ర ధారణ' తప్పక పోవచ్చును. ఇంకొందరైతే... ఎక్కు వెదరని గాంభీర్యముతో సాహసములను చేయ వచ్చును. మరి కొందరు- పట్టుదల, మూర్ఖత్వములతో నుండ వచ్చును. కొద్దిమంది- ధర్మమును హీన పరుచ వచ్చును. చాల మంది... ధనము మీద- విశేష మైన ఆసక్తిని కలిగి యుండ వచ్చును.

2] జన్మ లగ్నము నందు- సర్ప గ్రహ మైన కేతు వున్న యెడల... ఆ జాతకుని దేహము- వక్రముగ గానీ, పొట్టిగ గానీ లేదా ఈ రెండు లక్షణముల తోటి గానీ యుండ గలదు. కొంత మందికి- హస్తములు వ్యాధి గ్రస్తముగా నుండ వచ్చును. మరి కొంత మందికి- చర్మ సంబంధిత అనారోగ్యము లుండ వచ్చును. ఈ జాతకుల నందు... కుటిలత్వము, కుత్సితము గల వారు యుండ గలరు. ఇంకను... చపలత్వము, విచిత్ర ప్రవర్తనలు గల వారును యుండ గలరు. వీరి సంభాషణల యందు అసత్యములు కూడ నుండ గలవు.

3] ఆరూఢ లగ్నమునకు- రాశి చక్రము నందు పంచమ స్థానము నందు కేతువు ఉన్న యెడల... ఆ జాతకుడు- గణిత శాస్త్రము నందు ఉద్దండ పండితుడు కాగలడు.

## సర్ప గ్రహములు-ద్వితీయ స్థాన ఫలితములు

4] జన్మ లగ్నము నందు- ద్వితీయ రాశిలో రాహువున్న ఎడల.. శారీరక ముగా బలవంతులుగా యుండ గలరు. ఈ జాతకులలో కొంత మంది- చేపలు, మాంసము విక్రయ వ్యాపారముల నందు యుండ గలరు. ఇంకొంత మందికి- ధన హీనతతో... నీచ గ్రహముల యందు నివసించ వలసి రావచ్చును. మరి కొంత మందికి- తీరని దుఃఖములును యుండ వచ్చును. వీరికి- దంతములు ఘోరమ్ముగా యుండి, బయటికి పొడుచు కొని రావచ్చును.

5] ఒక జన్మ లగ్నము నందు- ధన భావము లేదా కుటుంబ భావములో కేతు వున్న ఎడల... శూరత్వము మరియు కలహముల యందు నేర్పు యుండ గలదు. వ్యాపారము ద్వారా ధనము లభించ గలదు. కుటుంబ విరోధము యుండ వచ్చును. ఈ జాతకులకు- బంగారు వసు తత్త్వము యుండ గలదు. మరి కొంత మంది- పరుష వాక్యములతో ఇతరులను బాధించ వచ్చును. ఇంకొంత మందికి- ముఖ సంబంధిత వ్యాధులును అంకురించ వచ్చును. వీరి యందు విద్యాంసులును యుండ గలరు. వీరికి- క్రింది దంతములు వెడల్పుగా నుండ వచ్చును.

6. ద్వితీయము నందు... దశమ భావాధిపతి- రాహు-కేతువులతో సంయో గము నంది యున్న... నీచ జనుల ద్వారా ధనలక్ష్మి చేకూర గలదు.

7. ద్వితీయాధిపతి- తన శత్రు స్థానములో యున్నప్పుడు... ఆ ద్వితీయము నందు- రాహువు నెలకొని యున్న ఎడల... ఆ ద్వితీయాధిపతి దశలో- ధన-ధాన్య-పశు సంపదలు కుంచించుకు పోగలవు.

8. ద్వితీయ స్థానాధిపతి- నీచ స్థానము నందు; ద్వితీయ స్థానము నందు- క్షీణ చంద్రుడు, కేతువు కలసి యున్న... జాతకుడు- నత్తి వా డగును.

9] ద్వితీయాధిపతి- నీచ స్థానము నందు... పాప గ్రహముల దృష్టిని పొంది నప్పుడు కేతువు- ద్వితీయ స్థానము నందు ఉన్ననూ... నత్తి ఏర్పడ గలదు.

## సర్ప గ్రహములు-తృతీయ స్థాన ఫలితములు

10] రాహువు- భ్రాతృ భావము నందు ఉన్న ఎడల... అన్నదమ్ములు నశించ వచ్చును. కొందరికి శూరత్వము కూడ యుండ వచ్చును.



11] రాహువుకు- తృతీయ స్థానము ఉచ్ఛలో నున్న ఎడల... కళత్ర సౌఖ్యము, పుత్రోత్సాహము, ధన-ధాన్య లాభములు, వాహన యోగము, దాన-దాసీ పరి వారము యుండ గలవు.

12] కేతువు- తృతీయ స్థానము నందు ఉన్న ఎడల... శత్రు మరియు బంధు నాశము జరుగును. ధన-భోగాది ఐశ్వర్యములును సిద్ధించును. బాహువులకు- పీడ యుండ వచ్చును. మానసిక ఉద్వేగము యుండ వచ్చును.

13] తృతీయ స్థానము నందు- తృతీయాధిపతి, రాహువు కలసి యున్నచో... 'సర్ప గండము' తప్పక రావచ్చును.

## సర్ప గ్రహములు-చతుర్థ స్థాన ఫలితములు

14] ఒక రాశి చక్రము నందు.. రాహువు- మాతృ భావములో నున్న... గ్రామ ములు వంటి పురాతన శిథిల గృహముల యందు నివాసము ఉండ వలసి రావచ్చును. వాహన యోగము భంగపడ వచ్చును. పాత వస్త్రములను ధరించ వలసి రావచ్చును. నీచ స్నేహము ఏర్పడవచ్చును. కొంత మందికి- మతి చలించ వచ్చును. బంధు ద్వేషము యుండ వచ్చును. కొంత భూవసతిని కలిగి యుండ గలరు.

15] చతుర్థ (మాతృ) స్థానము నందు- కేతువు నెలకొని యున్నచో... తల్లి దండ్రులకు దూరులు కావచ్చును. మిత్రులు అభిమానముగ చూడక పోవచ్చును. తండ్రి సంపాదించిన ఆస్తి-పాస్తులు హరించుకు పోవచ్చును. కొందరు పాటుతో దేశ భ్రష్టత్వము ప్రాప్తించ వచ్చును.

16] ఒక అంశ చక్రము నందు... రవి-రాహువులకు- కుజుని దృష్టి సోకిన... గృహము భగ్గున కాలి పోవచ్చును.

17] జన్మ లగ్న, అంశ లగ్నముల యందు... ఒక దాని యొక్క లగ్నమునకు చతుర్థ స్థానములో- శని-రాహువు లున్న... పాపాల గృహ మందు నివాస ముండ వలసి రావచ్చును.

18] పై విధముగా కుజ-కేతువులు కలసి యున్న... ఇటికల గృహ వాసము యుండ గలదు.

19] 1-12 స్థానముల యందు- పాప గ్రహములు; మాతృ స్థానము నందు... కుజుడు, పుత్ర స్థానము నందు- రవి-బుధ-రాహువులు; అష్టమ స్థానము నందు శని యుండినచో... గొప్ప దుఃఖములు ప్రాప్తించ గలవు.

MOHANPUBLICATIONS.COM

## సర్ప గ్రహములు-పంచమ స్థాన ఫలితములు

20| రాశి చక్రము నందు... పుత్ర భావములో- రాహువు నెలకొని యున్నచో... మలిన సంతానము కలుగును. దీనత్వము, అవ్యక్త మానసిక వేదనలు, అస్థిర బుద్ధి యుండ గలవు. పంచమ స్థాన రాహువునకు- పాప గ్రహ సంబంధమున్న... వయసు పెరుగుతున్న కొలది- అశాంతి, మానసిక వేదన, దేహ బాధ్యములు, ఆశా భంగములు, చిత్త చాంచల్యము, కార్యాటంకములు యుండ గలవు.

21| కేతువు- పంచమ స్థానములో నున్న... మంత్ర శాస్త్రము నందు, రస విద్యా శాస్త్రము నందు ప్రవేశము గలుగును. గణిత శాస్త్ర పరిజ్ఞానము పెంపొంద గలదు. వ్రాతల యందు నేర్పు గలుగును. ఐహిక-ఆముష్మిక సౌఖ్యములు సిద్ధించును. పుత్ర విచారము, ప్రజా కలహము, పితృ ద్వేషము లుండ వచ్చును. తత్త్వ విచార జ్ఞానము నంద గలరు.

22| పంచమ కేతువునకు- గురు-శుక్ర సంబంధము ఏర్పడినచో... పుత్రికా పుత్ర సంతతి సమానముగ నుండ గలదు.

23| పంచమ గురువునకు... సప్తమమున- రవి; శనికి- 6 వ రాశిలో రాహువు యున్న... ఒక్క పుత్రుడే జన్మించ గలడు.

24| ధనూ-మీన-మకర లగ్నములు గల వారికి... పంచమ స్థానము నందు- రాహువు గానీ, కేతువు గానీ యున్న... సంతతి త్వరగా జన్మించును.

25| పంచమము- బల హీనమై, లాభములో- రాహువు ఉన్న... వార్ధక్యము నందు- సంతానము ప్రాప్తించును.

26| పంచమ గురువునకు- రాహు సంబంధ మున్నచో... పుత్ర సంతతి నష్ట మగును.

27| పంచమములో- పాప గ్రహ దృష్టి సోకిన రాహు ఉన్న... నిస్సంతులు కావచ్చును.

28| పంచమ శనికి- చంద్ర దృష్టి సోకి; పంచమాధిపతి, రాహువు కలసి యున్న... 'సర్ప దోషము' సంభవించి, సంతతి కలుగదు.

29| పుత్రకారక గ్రహము, రాహువు కలసి యుండి; పంచమాధిపతి- కుజునున్న అంశాధిపతితో సంయోగము చెందినా... 'నాగ దోషము' సంభవించి, నిస్సంతు లగుదురు.

MOHANPUBLICATIONS.COM



30| పంచమాధిపతి- గురు-కుజులతో కలసి యుండి; లగ్నాధిపతి, రాహువు 6-8-12 స్థానముల యందున్న... సంతాన ప్రాప్తి యుండదు.

31| పంచమ రాహువు- బలహీనముగా నున్నచో... అన్య పురుషుని ద్వారా సంతతి యుండ వచ్చును.

32| లగ్నాధిపతి- చతుర్థ మందు, చతుర్థాధిపతి- లగ్నము నందు యుండి; వీరిలో ఎవరి కైనను- పంచమములో రాహు-కేతు సంబంధ మేర్పడిన... జార సంతతి యుండ గలదు.

33| అంశ చక్రము నందు పంచమములో కేతువునకు- బుధ-శుక్రుల దృష్టి సోకిన... దాసీ పుత్రులు యుండ గలరు. లేదా దాసి ద్వారా సంతతి కలుగును.

34| లగ్నమున- శని, చతుర్థమున- రాహువు నెలకొని యున్నచో... దత్త పుత్ర యోగము ఉండ గలదు.

35| లగ్నమునకు- 5-9 స్థానముల యందు... శని-శుక్ర-కుజులు కలసి యుండి; చంద్ర-రాహువుల సంబంధము లేక యున్న... దత్త పుత్రుడు యుండ వచ్చును.

36| లగ్నాధిపతి, తృతీయాధిపతి, రాహువులు పంచమమున కలసి యున్న... కవల పిల్లలు జన్మించ గలరు.

37| పంచమాధిపతి- పాప గ్రహములతో... దశమము నందుండి, లగ్నము నందు రాహువుండి; వేఱు ఏ స్థానము నందైననూ నాలుగు గ్రహములు కలసి యున్న... ఇద్దఱు గానీ, అంతకంటె ఎక్కువ మంది గానీ బిడ్డలు పుట్ట గలరు.

38| పంచమాధిపతి- బలహీనుడై, కుజ-రాహువుల దృష్టి నంది యున్న... తన సంతతిచే నిందింప బడ వచ్చును.

39| పంచమము నందు- బలయుక్తులైన రాహు-కేతువులున్న... పర పీడా శక్తుల నుపాసించ గలరు.

40| గురు-రాహువులు లేదా గురు-కేతువులు- పంచమ స్థానములో కలసి యుండగా; శుక్ర దృష్టి సోకిన... విద్య నందు ప్రతిభను కలిగి, రాణించ గలరు.

41| రవి-రాహువులు- రాశిచక్రము నందు... శుభుల తోడను, అంశ చక్రము నందు- పాపుల తోడను పంచమమున కలసి యున్న... 'విష వైద్యము' నందు ప్రావీణ్యము నంద గలరు.

42] గురు-కేతువులు- 'అంశ చక్రము' నందు 2-3-5 స్థానముల యందు కలసి యున్న... గణిత విద్య యందు ప్రతిభ యుండును.

43] శుక్ర-కేతువులు- అంశ చక్రము నందు... పంచమ స్థానములో- పరస్పర దృష్టిని కలిగి యున్న... యజ్ఞములను చేయించు ప్రజ్ఞ యుండ గలదు.

44] రాశి-అంశ చక్రముల యందు- రాహు-కేతువులు పంచమ స్థానములో చంద్రునితో కలసి యున్న... నిరంతర ఆందోళన యుండ గలవు.

## సర్ప గ్రహములు-షష్టమ భావ ఫలితములు

45] షష్టమ స్థానము నందు- రాహువు ఉన్న... ధన-భోగములు, మంచి వైవాహిక భాగ్య స్వామి(ని), మూల శంక, శత్రు జయము ప్రాప్తించును.

46] షష్టమ స్థానము నందు- కేతువు ఉన్న... ధైర్యము, పశు సంపద, చోర బుద్ధి, కుటిలత్వము, చంచల స్వభావము, అవమానములు, శత్రు-రోగ-ఋణ బాధలు ఉండ గలవు.

47] కేతువు- నవాంశ లగ్నము నందు షష్టమ పాప గ్రహ దృష్టి నంది యున్న... చెవి ఖండించ బడ గలదు.

48] రాహువు, ద్వితీయాధి పతి కలసి షష్టమ స్థానము నందు ఉన్నచో... దంత వ్యాధులు సోక వచ్చును.

49] షష్టమాధిపతి- 8-1 స్థానముల యందు రాహువు మరియు కేతువులతో సంయోగము నంది యున్న... దేహము నందు ముఖ్యముగ పెదవుల యందు పుండ్లు ఏర్పడ వచ్చును.

50] 6-8-12 స్థానముల యందు- రాహువు లేదా కేతువుతో భాగ్యాధిపతి కలసి యున్న... ప్రాణాంతక మూల శంక ప్రాప్తింప వచ్చును.

51] లగ్న-షష్టాధిపతులకు- మాంది-రాహు-కేతువుల సంయోగము జరిగిన చంద్ర భుక్తి యందు... సర్ప సంబంధి యైన పోరు కలుగ వచ్చును. మరియు మశూచికాది ద్వార బాధ యుండ వచ్చును.

52] షష్టమము నందు- చంద్రుడు, లగ్నము నందు- రాహువు యున్నచో... అపస్మార వ్యాధి సోక వచ్చును.

MOHANPUBLICATIONS.COM



53] షష్టమ కుజ-శనులకు- రవి-రాహువుల దృష్టి సోకినచో... దీర్ఘ వ్యాధులు ఉండ వచ్చును.

54] లగ్నాధి పతికీ, షష్టాధి పతికీ- రాహు-కేతువుల సంయోగము ఉన్నచో... సర్ప సంబంధిత పీడలు ప్రాప్తించును.

55] లగ్నము నందు ఉన్న షష్టాధిపతికి- చంద్ర-రాహువుల సంయోగము యున్నచో... జననాంగము(పురుషాంగము)నకు శస్త్ర చికిత్స జరుగ వచ్చును.

56] 1-6-8 స్థానాధిపతుల దశలో- రాహు-కేతువుల కలయిక యున్న... సర్ప దంష్ట్ర (పాము కాటు)కు గురి కా వచ్చును.

57] షష్టమాధిపతికి- రాశ్యంశల యందు కేతు సంబంధ మున్న... కారాగార వాసము ప్రాప్తించ వచ్చును.

58] 1-6-8 స్థానాధిపతులు- కేంద్రకోణముల యందు రాహు-కేతువులతో కలసి యున్న... బందిఖానా యుండ వచ్చును.

## సర్ప గ్రహములు-సప్తమ స్థాన ఫలితములు

59] సప్తమ స్థానము నందు- రాహువు యున్న... అమాయకురాలైన భార్య, వ్యాధి పీడిత యైన భార్య, ద్వితీయ కళత్రము ప్రాప్తించ నగును. నీచ స్త్రీలతో సంపర్కము, వ్యభిచార ప్రవృత్తి, బుద్ధి మాలిన్యము, సంతాన హీనత, కళత్రము ద్వారా నష్టము ఉండ వచ్చును.

60] సప్తమము నందు- కేతువు యున్నచో... తెలివి-తేటలు గల భార్య, దైవ భక్తి. భార్య యందు గాఢ ప్రేమలు నుండ గలవు. భార్య వియోగ దుఃఖము, కాముకత్వము, పాప కార్యాసక్తి, కోపము, జల గండము, ధన హానియు కలుగ వచ్చును.

61] సప్తమము నందు- శని-రాహు-కేతువులు యున్నచో... స్తన్య పటుత్వము లేని (వ్రేలాడు చన్నులు గల) భార్య లభించ గలదు.

62] సప్తమ భావాధిపతి- కేతువుతో కలసి యున్నచో... చిన్న చన్నులు గల భార్య లభ్యము కాగలదు.

63] కళత్ర (సప్తమ) అధిపతి- రాహువుతో కలసి యున్నచో... విశాల మగు స్తనము లున్న కళత్ర ప్రాప్తి యుండును.

64] రాహు-కేతువులు- రాశి చక్ర సప్తమ స్థానములో పాప గ్రహ సంబంధములు నంద యున్న... కఠినత్వము గలది, పాప కర్మల నాచరించునది, నిందలకు గురియగునది యగు భార్య లభ్యము కాగలదు.

65] రాహు-కేతువులు... రాశి చక్రము నందు- సప్తమ స్థానము నందునూ, అంశ చక్రము నందు- క్రూర గ్రహాంశల యందునూ యున్న... విష ప్రయోగము చేయు భార్య ప్రాప్తించ వచ్చును.

66] శుక్రుడు- సప్తమ స్థానము నందు శుభ గ్రహ 'సంబంధ-వీక్షణము'లు లేకుండ యున్నప్పుడు... సప్తమాధిపతి- రాహువుతో కలసి యున్న... వ్యభిచార తత్త్వము ఏర్పడ వచ్చును.

67] సప్తమ స్థానము నందలి కుజ-రాహువుల 'సంయోగము' వలన... ఆ జాతకుడు- అన్య కుల స్త్రీలతో వ్యభిచరించ గలడు.

68] సప్తమ స్థానాధిపతి- బలహీనుడై నప్పుడు గానీ, కుజ నవాంశలయందు ఉన్నప్పుడు గాని రాహు సంయోగము జరిగినచో... జాతకుడు- గర్భిణీ స్త్రీలతో వ్యభిచరించ గలడు.

69] పై గ్రహ యోగము నందు- రాహువుతో పాటుగ బుధుడు కూడ కలసి యున్న... పడుపు (వేశ్యా) వృత్తి యందున్న స్త్రీలతో వ్యభిచరించ గలడు.

70] పై యోగము నందు- శని-రాహువులు యున్నచో... హీన జాతి స్త్రీలతోటి సంగమించ గలడు.

71] పై యోగము నందు- శుక్ర-రాహువులు కలసి యున్న... ఉత్తమ కుల సంజాత లైన విధవా స్త్రీలతో రతిని సాగించ గలడు.

72] ద్వితీయ స్థానము నందు- శని, సప్తమ స్థానము నందు- రాహువు ఉన్న... ఇరువురు భార్య లుండ వచ్చును.

73] సప్తమ స్థానము నందు- శని-రాహువులు కలసి యున్నచో... ముగ్గురు భార్యలకు ఆస్కార మున్నది.

74] సప్తమ స్థాన, సప్తమాధిపతులకు- శని-రాహువులతో సంబంధ మున్న... భార్యను వదలి వేయును.

75] సప్తమాధిపతికి- సప్తమ స్థానములో రాహువు యున్న... కళత్ర నష్టము యుండ గలదు.



76] సప్తమాధిపతి, రాహువూ దశమము నందు కలసి యున్న యెడల... విష ప్రయోగముతో భార్య మరణించ గలదు.

77] సప్తమమున- కుజుడు, ద్వితీయమున- రాహువు, 4-8-12 స్థానములలో యింకొక స్థానము నందు- శుక్రుడు యున్న... వివాహ మైన సంవత్సరమే భార్యకు హాని యుండ గలదు.

78] సప్తమములో- బుధ-కేతువులు కలసి యున్నచో... భార్యకు వ్యాధి బాధ యుండ గలదు.

79] సప్తమ స్థాన రాహువుకు- పాప గ్రహముల దృష్టి సోకిన యెడల... దేశ సంచారము గలుగును.

## సర్ప గ్రహములు-అష్టమ స్థాన ఫలితములు

MOHANPUBLICATIONS.COM

80] అష్టమ స్థానము నందు- రాహువు యున్న... విష ప్రాణులైన- సర్పములు, తేళ్ళు, మండ్రగబ్బలు మున్నగు కీటకముల ద్వారా బాధ లుండ గలవు. మరియు అక్రమ ధనార్జనము. నీచ స్వభావములు, పాప కార్యముల యందు ఆసక్తి, సౌఖ్య హీనతలు, గుప్త వ్యాధులు, అంగ కోశము వాచుట, జూదముల యందు ఆసక్తి. శత్రువుల ద్వారా గండములు ప్రాప్తించ వచ్చును.

81] అష్టమ స్థానము నందు- కేతువు యున్నచో... తల్లి దండ్రులకు సౌఖ్యము లేకుండుట, స్వసుఖమునకు ఆటంకములు, దుఃఖ-పరితాపములను పొందుట, ఆర్థిక సంబంధ మైన విరోధములు ఏర్పడుట, వంచన, దొంగతనము, శారీరక బాధలు, వాహనముల ద్వారా గండములు ప్రాప్తించ వచ్చును.

82] శని- 1, గురువు- 3, బుధుడు- 4, రవి- 5, కుజుడు- 7, శుక్రుడు- 8, రాహువు- 9, కేతువు- 12, చంద్రుడు- 6-8-12 స్థానముల యందు స్థితిని కలిగి యున్న... బాలారిష్టము లుండ గలవు.

83] అష్టమము నందు బుధునితో కలసి యున్న రవి- రాహు గ్రస్తుడై యున్న వేళ జన్మించిన శిశువు- తల్లితో సహా మృతి నందును.

84] అష్టమ స్థానము నందు- కుజుడు యున్నప్పుడు; శనితో కలసి యున్న చంద్రుడు- రాహు గ్రస్తు డైన... మాతా శిశువు లిరువురూ మరణించ గలరు.

85] అష్టమ గ్రహాధిపతి దశ నుండి 7వ దశ- రాహు దశ యైన యెడల... మృత్యువు ప్రాప్తించును.

86] అశ్వని, మఖ, మూల. ఆశ్లేష నక్షత్ర జాతకులకు– అష్టమ రాహు గ్రహ దశ మారకము నివ్వ గలదు.

87] విశాఖ నక్షత్ర జాతకులకు– అష్టమ కేతు–శుక్రుల చివరి దశ యందున గానీ, రవి దశ యందున గానీ మృత్యువు ప్రాప్తింప వచ్చును.

88] జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు– అష్టమ రవి–చంద్ర దశలు తప్పిన ఎడల... రాహు దశ మారకము (మరణము) నివ్వ గలదు.

89] శ్రవణా నక్షత్ర జాతకులకు– అష్టమ రాహు–గురు దశలు 'మారకము' నీయ వచ్చును.

90] రేవతీ నక్షత్ర జాతకులకు– అష్టమ శుక్ర లేదా రాహు దశలు 'మృత్యువు' నీయ గలవు.

91] మేష లగ్న జాతకులకు– అష్టమ శని–రాహు దశలు సామాన్య మారకము నీయ గలవు.

92] వృషభ లగ్న జాతకులకు– అష్టమ బుధ–శుక్ర–రాహు దశలు ప్రబల మరణము నీయ గలవు.

93] కర్కాటక లగ్న జాతకులకూ... పై విధము గానే యుండును. కేతు దశ– సామాన్య మారక ప్రదము!

94] సింహ లగ్నము వారికి– అష్టమ గురు–శుక్ర–రాహు–కేతువుల దశలు... సామాన్య మృత్యు ప్రదము!

95] కన్యా లగ్న జాతకులకు– అష్టమ బుధ–రాహు దశలు ప్రబల మృత్యువు నిచ్చును. కేతు దశ– సామాన్య మృత్యు ప్రదము!

96] తులా లగ్న జాతకులకు– అష్టమ రవి–గురు–రాహువుల దశలు మరణ ప్రదము!

97] వృశ్చిక లగ్న జాతకులకు– అష్టమ రవి–బుధ–శుక్ర–శని–రాహు దశలు ప్రబల మారక ప్రదము!

98] ధనుర్ లగ్న జాతకులకు– అష్టమ చంద్ర–గురు–శని–రాహువుల దశలు సామాన్య మరణ యోగము నీయ గలవు.

99] మకర లగ్న జాతకులకు– అష్టమ రవి–చంద్ర–బుధ–గురు–శుక్ర–రాహు దశలు– మారకము నీయ గలవు.



100] కుంభ లగ్న జాతకులకు– అష్టమ చంద్ర–శుక్ర–శని–రాహు గ్రహ దశలు సామాన్య మారకము నీయ గలవు.

101] మీన లగ్న జాతకులకు– అష్టమ రాహు దశ ప్రబల మారక ప్రదము!

102] అష్టమ రాహు దశ యందు– ఆ రాహువు యొక్క అంతర్దశలో మృత్యువు గలుగును.

103] అష్టమాధిపతి యున్న రాశి నుండి... 6–8 రాశులలో రాహువు యున్న ఆ దశ– మారకము నీయ గలదు.

104] అష్టమ చంద్రుడు– రాహువు లేదా కేతువుతో సంయోగము నందినచో.. చాతుర్థిక జ్వరముచే మృత్యువు ప్రాప్తించును.

105] రవి–శని–రాహువులు– క్రూరాంశ యందున్న అష్టమాధిపతి యొక్క దృష్టి నందినచో... వాహన ప్రమాదములలో– 'సామూహిక మరణము' ప్రాప్తించ గలదు.

MOHANPUBLICATIONS.COM

106] అష్టమ భావాధిపతి నెలకొని యున్న ద్రేక్కాణాధిపతి– శని–రాహువులు లేదా మాంది గ్రహముతో సంయోగము నందినచో... బలవన్ మరణము సంభవించును.

107] అష్టమములో– శుక్రుడు, షష్ఠాధిపతి కలసి యుండగా; రాహువు– క్రూర షష్ఠ్యంశల యందున్న... శిరచ్ఛేదము వలన మరణ ప్రాప్తి యుండును.

108] అష్టమాధిపతి యున్న ద్రేక్కాణము– భుజంగ (సర్ప) సంజ్ఞలు గలదియై యున్న... ఉరి వలన మరణము గలుగును.

109] లగ్నాధిపతీ, ద్వితీయాధిపతీ– రాహువు లేదా కేతువుతో కలసి. 6–8–12 స్థానముల యందు యున్న... ఉరి వలన మరణము ప్రాప్తించును.

110] అష్టమము నందు.. రవి–శనులు– రాహువు లేదా కేతువు తోడ కలసి యున్న... వృక్ష పతనము వలన మృత్యువు ప్రాప్తించును.

111] బుధ–గురు–శుక్ర–పూర్ణ చంద్రులు... 6–8–12 స్థానముల యందు ఉన్నపుడు... సూర్యోదయ సమయములో జన్మించిన బిడ్డ– తక్షణమే మృతి నంద గలదు.

112] అష్టమ కేతువు సంచరించు నక్షత్ర దశ యందు జన్మించిన ఆ శిశువు– వెంటనే మరణము నందును.

113] అష్టమ స్థానము నందు– రవి–రాహువులు కలసి యున్నచో... పుట్టిన బిడ్డ గానీ, కన్న తండ్రి గానీ తక్షణమే మరణించ గలడు.

## సర్ప గ్రహములు-నవమ స్థాన ఫలితములు

114] నవమ స్థానము నందు– రాహువు యున్న యెడల... హెచ్చు–తగ్గులు గల భాగ్య–సంపద లుండ గలవు. మరియు విదేశీ యానము, మానసిక కల్మషము, పితృ వియోగము, అనాచారము, బాలారిష్టములు, క్లీవత్వము, కడు దుర్మార్గ యోచనలు యుండ గలవు.

115] నవమ స్థానము నందు– కేతువు యున్నచో... స్వల్ప భాగ్య–సంపదలను, యుక్తాయుక్త విచక్షణను, ధైర్య–సాహసములను, శౌర్యమును, కార్య దక్షతను, పితృ సౌఖ్యమును కలిగించ గలడు. మరియును... క్షుద్ర దేవతో పాసనమును, కుటిల కర్మాసక్తిని, కుటుంబ క్షయమును, వాచాలతను ప్రాప్తింప జేయును.

116] దశమ రాహువునకు లేదా కేతువునకు– నవమ స్థానాధిపతితో సంబంధ–వీక్షణములు యున్న... సామాన్య భాగ్యము ప్రాప్తించును.

117] నవమాధిపతి–12, బుధుడు–9, రాహువు–3 స్థానముల యందున్న... భాగ్య హీనత గలుగును.

118] నవమాధిపతి– నీచ స్థానములో రాహువుతో కలసి యున్నచో... మూర్ఖత్వ, ఘన దారిద్ర్యము వంద గలడు. మరియు పితృ ద్వేషి యగును.

119] 5–8–12 స్థానాధి పతుల దశలలో... 6–8–9–12 స్థానముల యందలి రాహు అంతర్దశ– తండ్రికి మరణము సేయ గలదు.

## సర్ప గ్రహములు-దశమ స్థాన ఫలితములు

120] దశమ స్థానము నందు ఉన్న రాహువు– నాస్తికత్వము(నిరీశ్వర వాదము)ను కలిగించును. నగర–పట్టణ–గ్రామ ఆధిపత్యములను ఇచ్చును. ఉన్నత పదవులను, పదాశ్రయమును, అధిక కోరికలను కలుగ జేయును. మరియు ఇతరుల ద్రవ్యము మీద ఆసక్తిని, ఒక్కొక్కసారి ఉద్యోగ భ్రష్టత్వమును ప్రాప్తింప జేయును.

121] దశమము నందు– కేతువు యున్న... శాంత స్వభావమును, సద్గుణములను, అతి సామాన్య జీవితమును ఇచ్చును. మరియు పాప కృత్యముల యందు

MOHANPUBLICATIONS.COM



ఆసక్తిని, శౌచ్య ఆచారములను, అస్థిర కార్యములను, గుప్త విజ్ఞానములను, వ్యభిచార ప్రవృత్తిని కలుగ జేయును.

122] దశమ రాహువు– బలవంతుడై యున్నచో... స్వతంత్ర వృత్తి ఏర్పడును.

123] రాహువునకు గల– దశమ స్థాన స్థితి లేదా దశమాధిపతితో గల పరస్పర సంబంధములను బట్టి... రక్షణ శాఖకు సంబంధించిన ఉద్యోగ–వ్యాపారములు ప్రాప్తించును.

124] పై విధముగా కేతువునకు సంబంధ మున్నచో... వైద్య–ఆరోగ్య శాఖల యందు ఉద్యోగ–వ్యాపారములు కలుగ గలవు. మరియు ఆధ్యాత్మిక లేదా మత సంబంధిత వృత్తి–ఉద్యోగము లేర్పడును.

125] దశమ రాహువు– నీచ శిక్షలను వేయు ఉద్యోగము నిచ్చును.

126] దశమము నందలి దశకు– రాహు–కేతువుల దృష్టి సోకిన యెడల... వృత్తి యందు అభివృద్ధి లోపించి, చిక్కులు ప్రాప్తించును.

127] దశమ స్థానము నందు– చంద్రుడున్నచో... రాహు–కేతువులు– శుభ గ్రహ యుక్తులై యున్న యెడల... జాతకుడు– జప–తపముల నాచరించు వాడై, యజ్ఞమును చేయ గలడు.

## సర్ప గ్రహములు-ఏకాదశ స్థాన ఫలితములు

128] ఏకాదశ (11వ) స్థానము నందు– రాహువు యున్న... ధైర్య–సాహసములను, వినయమును, సౌందర్యమును, సంకల్ప సిద్ధిని, సౌఖ్యమును, పలు విధ లాభములను ప్రాప్తింప జేయును. మరియు విదేశీ యానమును, అన్యాయార్జిత ధనమును, నీచ వ్యాపారములను, చంచల నేత్రములను కలుగ జేయును.

129] ఏకాదశ స్థానము నందు– కేతువు యున్న... విద్యా పాండిత్యమును, తేజస్సును, స్ఫుట మైన వాక్కులను, ధనార్జనా నైపుణ్యమును, భోగ లాలసత్వమును ప్రాప్తింప జేయును. మరియు గుప్త వ్యాధులను, బల హీన సంతతిని, కృశించిన శరీరములను ఇచ్చును. ఇతరులకు చేయు ప్రతి పని యందును– ప్రతి ఫలము నాశించునట్లు చేయుట వలన... ధన సంపదలు చేకూరు చుండును.

130] శని–కేతువులు– ఏకాదశము నందు కలసి యున్ననూ లేదా ఏకాదశాధి పతి దృష్టివంతుడై యున్ననూ... నీచ కార్యాచరణము ద్వారా ధన లాభము లుండ గలవు.

131] ఏకాదశము నందు- రాహువు యున్ననూ, ఆ స్థానాధిపతి- దృష్టి నంది యున్ననూ... విదేశీ వస్తు విక్రయము ద్వారా గానీ, పర దేశ పూరక భ్రమణము ద్వారా గానీ... ధన-లాభములు సిద్ధించును.

132] ఏకాదశ స్థానము నందు- కేతువు నెలకొని యున్నచో... వ్యవహారాదుల యందు విశేష లాభములు ప్రాప్తించ గలవు.

133] ద్వితీయ-ఏకాదశాధిపతులు- 6-8-12 స్థానముల యందు ఉండి; ద్వితీయమున- రాహువు, ఏకాదశము నందు- కుజుడు నెలకొని యున్నచో... రాజు ద్వారా ధనము ప్రాప్తించ గలదు.

134] బుధ-శుక్రులు- రాహువుతో లేదా కేతువుతో ఏకాదశము నందు కలసి యున్న... జాతకుని జ్యేష్ఠ సహోదరి వైధవ్యము నంద గలదు.

MOHANPUBLICATIONS.COM

## సర్వ గ్రహములు-ద్వాదశ స్థాన ఫలితములు

135] ద్వాదశ (12వ) స్థానము నందలి కేతువు- 'మోక్ష పథ గామి'గ యుండ గలడు.

136] ద్వాదశ (వ్యయ) స్థానము నందు- రాహువు యున్నచో... ఇహం కపట వర్తనము, నీచ వృత్తి, నిర్దయ, కడు దుఃఖము, దేశ సంచారము, పర దూషణ, అక్రమ కార్యములు-ధన వ్యయము, నేత్ర వ్యాధులు, నరక లోక గతి, భిక్షాటనా జీవితములను ప్రాప్తింప చేయును. ఊహ కందని విధముగా ధన వ్యయ ముండ గలదు.

137] ద్వాదశ స్థానము నందు- కేతువు యున్న... హీన గుణములను, మానసిక వైకల్యములను, శత్రు వృద్ధిని, పర కార్యముల భంగ పరుచు బుద్ధిని, నిందలను, వ్యాధి గ్రస్త శరీరమును ప్రాప్తింప చేయును. మరియు ధర్మ కార్యాచరణమును పాటింప చేయును. మరణానంతరము ముక్తిని కలుగ చేయును.

138] ద్వాదశ స్థానము నందు- గురు-శుక్ర-కేతువులు కలసి యున్న... కొలది ధన వ్యయము, హెచ్చు ధనార్జన యుండ గలదు.

139] మేష లేదా సింహ జన్మలగ్నము నందు... పాప గ్రహ సంబంధము లేని కేతువు- ద్వాదశము నందున్న... జీవన్ముక్తి, మోక్షము సిద్ధించ గలదు.



140] ద్వాదశ స్థానాధిపత్యము గలిగిన శుక్రుడు- 1-4-7-10-12 స్థానముల యందు కేతువుతో కలసి యున్న... కైవల్యము ప్రాప్తించ గలదు.

141] ద్వాదశ స్థానము నందు- శుభ గ్రహ సంబంధము గల లాభాధిపతి, కేతువు కలసి యున్న... తప్పక మోక్ష ప్రాప్తి సిద్ధించ గలదు.

142] కేతువు- 12, గురువు- 10, శని- 9 లేదా 3, పూర్ణ చంద్రుడు- 4 స్థానముల యందు ఇతర గ్రహ సంబంధములు లేకుండ యున్న... జాతకునికి- వైరాగ్యము, పరిశుద్ధాత్మ, సత్కర్మాచరణము, తపో స్థిరత్వము, జ్ఞాన యోగ సిద్ధి, పునర్జన్మ రహిత కైవల్యము ప్రాప్తించ గలదు.

143] ద్వాదశము నందు- రాహువు యున్న... నరకము ప్రాప్తించ గలదు.

144] శని- 8, గురువు- 10, కేతువు- 12 స్థానముల యందు- బలము గలిగి యున్న... బ్రహ్మ రంధ్ర విచ్ఛేదనము ద్వారా మరణము సిద్ధించును.

145] ద్వాదశ స్థానము నందు- శుక్ర-రాహువులు కలసి యున్న... మధు అన్న ప్రాప్తించ గలదు.

## సర్వ గ్రహములు-రాజ యోగములు

146] మకర లగ్నము నందు- కుజ-బుధ-శనులు, కుంభ లగ్నము నందు- రాహువు యున్నచో... రాహు దశలో గంగా స్నానాది తీర్థ యాత్రలు ప్రాప్తించ గలవు.

147] రాహువు- రవి-కుజ-శనులలో ఏ ఒక్కరితో నైనను కలసి, 4-7-10 స్థానముల యందున్న... అధిక రాజ యోగము ప్రాప్తించ గలదు.

148] 3-4-7-10 స్థానముల యందున్న కేతువు- యోగముల నీయ గలదు.

149] సింహ లగ్నము నందు- కుజుడు, చతుర్థము నందు- శని, పంచమమున- రాహువు, సప్తమమున- చంద్ర-శుక్రులు, దశమమున- రవి-బుధులు యున్న... వేన వేల లక్షల ధన యోగ ముండ గలదు.

150] సింహ లగ్నము నందు- గురువు, తృతీయము నందు- కుజ-శుక్రులు, చతుర్థము నందు- రవి-బుధులు, ఏకాదశమున- రాహువు నెలకొని యున్న... రాజ యోగము సిద్ధించును. ఈ జాతకునికి- శుక్ర దశ విశేష యోగ ఫలితముల నీయ గలదు.

151] సింహ లగ్నము నందు- చంద్ర-గురులు, షష్ఠమమున- కుజుడు, దశమ స్థానములో- రాహువు నెలకొని యున్న.. ఆ జాతకునికి- కుజ దశలో... వృత్తి ప్రాబల్యము, ధన-క్షేత్ర లాభాది యోగములు సిద్ధించును.

152] కేంద్ర-కోణ స్థానముల యందు... రాహువు గానీ, కేతువు గానీ రవి-కుజ-శనులతో కలసి యున్న.. రాజ యోగము కలుగును.

153] గురు-రాహువులు- 4. కుజ-కేతువులు- 10, రవి-శుక్రులు- 11 స్థానము లందు నెల కొని యున్నచో... విశేష రాజ యోగము కలుగును. (కొంత మందికి సంతాన భంగ మేర్పడ వచ్చును.)

154] రాహువు- ద్వాదశము నందు యున్న... కన్యా లగ్న జాతకులకు- యోగ ప్రదము కాగలదు.

155] పై స్థితి నందు రాహువుతో- కుజుడు కలసిన... ధన యోగ ముండును.

156] కన్యా లగ్నమున- గురువు, తృతీయమున- కేతువు యున్నచో... కేతువు దశలో ప్రబల రాజ యోగము కలుగును.

157] మకరము నందు- కుజ-బుధులు, కుంభము నందు- గురు-శనులు, కర్కాటకమున- రాహువు యున్న.. రాహు దశలో- పవిత్ర నదీ స్నాన, పుణ్య క్షేత్ర దర్శన యోగము లభించ గలదు.

158] లగ్నాధిపతి శుక్రుడు- కన్యా రాశి యందు కేతువుతో కలసి యున్న.. విశేష రాజ యోగము ప్రాప్తించ గలదు.

159] వృశ్చిక లగ్నము నుండి... 1-4-5-7-9-10 స్థానముల యందు- గురు-శుక్ర-శని-చంద్ర-రాహువులు- ఏ గ్రహము తోటి కలసి యున్ననూ... యోగ ప్రదమే!

160] రాహువు- రవి-కుజ-శనులలో ఏ ఒక్కరితో నైనను కలసి... 6-8-12 స్థానముల యందున్న... రాజ యోగ ప్రదము!

161] ధనుర్ లగ్న జాతకులకు- కేంద్ర స్థానముల యందు... రాహువు గాని, కేతువు గాని నైసర్గిక పాప గ్రహములతో కలసి యున్నచో... రాజ యోగము సిద్ధించ గలదు.

162] చంద్రుడు- రాహువు లేదా కేతువుతో కలసి మేష లేదా సింహ రాశుల యందున్న.. ధనుర్లగ్న జాతకులకు- రాజ యోగ ప్రదము!

MOHANPUBLICATIONS.COM



163] ద్వాదశ రాహువునకు- గురు సంబంధము ఏర్పడినచో... మకర లగ్న జాతకులకు- యోగ ప్రాప్తి!

164] వృషభము నందు- చంద్రుడు, మిథునమున- గురు-రాహువులు. తుల నందు- రవి-బుధ-శుక్రులు, ధనుస్సున- శని-కేతువులు కలసి యున్నచో... మకర లగ్నము వారికి- రాజ యోగ ప్రదము!

165] మకర లగ్న జాతకులకు... అష్టమము నందు- కుజ-శుక్ర-రాహువులు కలసి యున్న .. శుక్ర-రాహు దశలలో- రాజ యోగ ప్రాప్తి కలుగును.

166] కుంభ లగ్న జాతకులకు... లగ్నమున- రవి-శుక్రులు, దశమమున- రాహువు నెల కొని యున్న.. రాహు దశలో- రాజ యోగము సిద్ధించును.

167] పై జాతకులకు... శుక్ర-రాహువులు- లగ్నము నందు గానీ, అష్టమమున గానీ కలసి యున్ననూ... రాజ యోగము ప్రాప్తించును.

168] చంద్రుడు- 3, కుజుడు- 7, శుక్రుడు- 8, ఉచ్చ స్థితి లేదా నీచ భంగము నొందిన రవి- 9, బుధ-గురు-రాహువులు- 10, శని- 11 స్థానముల యందున నెలకొని యున్నచో... కుంభ లగ్న జాతకులకు- సుదీర్ఘ రాజ యోగ ఫలము కలుగును.

169] శుక్రుడు- 12, కుజుడు- పంచమ కోణము, గురువు- నవమ కోణము, బుధ-చంద్ర-రవులు- 2, శని- రాహువులు- 11 స్థానముల యందు నెలకొని యున్న.., కుంభ లగ్న జాతకులకు- ఘనమైన రాజ యోగము ప్రాప్తించును.

170] కుజ-శనులు- కేంద్ర కోణములలో రాహువుతో లేదా కేతువుతో కలసి యున్న.. మీన లగ్న జాతకులకు రాజ యోగము కలుగును.

171] రాహువు లేదా కేతువు- ఒంటరిగా కేంద్ర కోణముల యందు ఉన్న.. మీన లగ్న జాతకులకు- సామాన్య యోగ ప్రదము!

## సర్ప గ్రహములు-స్త్రీలకు ఫలితములు

172] సప్తమ స్థానము నందు- రాహువు, రవి కలసి యున్న ఎడల... స్మృతి వంధిన శిశువులు జన్మించ గలరు.

173] లగ్నము నందు- శని, పంచమము నందు- కేతువు, సప్తమము నందు- కుజుడు నెలకొని యుండి; గురు-శుక్రుల సంబంధములను కోల్పోయిన ఎడల... వంధ్యాత్వముతో సంతతిని పొంద లేరు.

174] కుజ–కేతువులు– 7, శని–రాహువులు– 1, గురువు– 8 స్థానములలో యున్న... నాగ దోషాదిగా గల పంచిత కర్మలు సంక్రమించి, సంతతి కలుగ నేరదు.

175] అష్టమ స్థానము నందు– శని, భాగ్యాధిపతి; ద్వితీయ స్థానము నందు– కుజ, రాహువులు కలసి యున్న... నాగ దోషాదిగా గల సంచిత కర్మలు సంక్రమించి, సంతతి కలుగ నేరదు.

176] పై విధము గానే... అష్టమ స్థానము నందు– శని, భాగ్యాధిపతి; ద్వితీయ స్థానము నందు– కుజ, రాహువులు కలసి యుండుటచే... నాగ దోషాది పాప కర్మల వలన సంతానము కలుగని సమయము నందు– ఏ కొంచెగా శుభ గ్రహ దృష్టి కలిగినను... వికారమైన సంతతి జనించ గలదు.

177] బుధ–కేతువులు– 4, రవి–శనులు– 5, కుజ–చంద్రులు– 7, గురు–రాహువులు– 10 స్థానముల యందు కలసి యున్నప్పుడు... భాగ్యాధిపతికి– అష్టమాధిపతితో సంబంధములు యున్న... అల్పయోగులు, ఆయుర్దాయము అంతగా లేని వారు సంతతిగ పుట్ట గలరు.

178] రాహు దోష ప్రభావమునకు గురియైన స్త్రీలు– 'బొట్టు–కాటుక' వంటి సౌభాగ్య–సంపదలను– భర్తల యుండీ దూరము చేసు కొంటారు. అంతేనా... ఆహార పదార్థముల(భోజనము)ను– ఎత్తి పడ వేయుట, గడపల మీద కూర్చొని పనులను చేయుట, జడను వేసికోక పోవుట వంటివి కూడ చేస్తారు.

179] కేతు గ్రహ దోష ప్రభావమునకు గురియైన మహిళలు– భ్రాంతి జనిత అనుమానములతో సతమత మౌతూ నుండ గలరు. కొంతమంది– "మా కేదో దీర్ఘ వ్యాధి కలదూ" యనీ; "పతి–సుత–బంధు జను లందరును నన్ను మోసము చేస్తున్నారూ" యనీ మరి కొంత మంది బాధ పడుతూ యుండ గలరు. కొంతమంది వారికి– ఏ వ్యాధి లేకున్నా... అర్థము లేకుండా ఏదో ఒక మందును మ్రింగుతూనే ఉంటారు.

## సర్ప గ్రహములు–బాలారిష్టములు ఆయుర్దాయ దోషములు

180] జాతక చక్రము నందు... ఎడమ భాగమునకు చెందిన నాలుగు స్థానముల యందునూ, కుడి భాగమునకు చెందిన ఎనిమిది స్థానముల యందునూ రాహువు యుండి; ద్వాదశమున... క్షీణ చంద్రుడు– పాప గ్రహ వీక్షితుడై యున్న... పుట్టిన బిడ్డ– పది రోజులు మాత్రమే జీవించి యుండ గలదు.



181] ఒక జాతక చక్రము నందు– పాప గ్రహ వీక్షితుడైన కేతువు; మేష–వృశ్చిక లేదా మకర–కుంభముల యందు– పాప గ్రహ వీక్షితుడైన రవి నెలకొని యున్న... ఆ శిశువు– రెండు నెలలకు లోపే మరణము నంద గలదు.

182] జన్మ లగ్నము నందు... లగ్నాధి పతి లేదా హోరాధిపతి లేదా నవాంశాధి పతి నెలకొని యున్న 'సూర్య గ్రహణ కాలము' నందు జన్మించిన ఆ శిశువు– ఒక్క ఏడాది మాత్రమే బ్రతికి బట్టకు కట్ట గలదు

183] లగ్నాదిగా... నాలుగవ స్థానము నందు నెలకొని యున్న రాహువుకు– కేవలము పాప గ్రహ వీక్షణము మాత్రమే యున్న ఎడల... పది లేదా పదునాలు వత్సరములకు మృత్యు నాసన్నము యగును.

184] దశ వర్గము లేని బలము గల పాప గ్రహ వీక్షణము పడిన రాహువు– లగ్నాదిగా నాలుగవ స్థానము నందు యున్నచో... పదిరెండు సంవత్సరములకు మరణము సంభవించ గలదు.

185] రాహువు– 6, రవి–శుక్రులు– 7 స్థానముల యందు నెలకొని యున్నచో... పంద్రెండు సంవత్సరములకు మరణ గండము! ఇది తప్పినచో... దీర్ఘాయువును పొంద గలరు.

## సర్ప గ్రహములు–ఉచ్ఛ–నీచాది పలు విషయములు

186] రాహువు : కన్యా రాశి– స్వక్షేత్రము! సింహ రాశి– మూల త్రికోణము! మిథున రాశి– ఉచ్ఛ స్థానము! ధనూ రాశి– నీచ స్థానము! రాహువు సంచారము– వక్ర గమనము! దశ– 18 సంవత్సరములు! మిత్ర గ్రహములు– శుక్ర–శనులు! శత్రు గ్రహములు– రవి–చంద్ర–కుజులు! సమ గ్రహములు– బుధ–గురువులు! స్వభావము– క్రూరము! జాతి– మ్లేచ్ఛ! లింగము– స్త్రీ! వర్ణము– కృష్ణ!

187] కేతువు : మీనరాశి– స్వక్షేత్రము! కుంభరాశి– మూల త్రికోణము! ధనూ రాశి– ఉచ్ఛ స్థానము! మిథున రాశి– నీచ స్థానము! కేతువు సంచారము– వక్ర గమనము! దశ– 7 సంవత్సరములు! మిత్ర–శత్రు–సమ గ్రహములు– తెలియుట లేదు. స్వభావము– ఘోరము–క్రూరము! జాతి– చండాల! లింగము– నపుంస! వర్ణము– చిత్ర! గుణము– తమస్సు!

## సర్ప గ్రహములు–ఇతర జాతక యోగ ఫలితములు

188] వ్యయము నందు– క్షీణ చంద్రుడు, రాహువు కలసి యుండి; అష్టమము నందు– శుభ గ్రహము లున్న... ఉన్మాదము ప్రాప్తించ వచ్చును.

MOHANPUBLICATIONS.COM

189] శని - 1, రాహువు - 7, శుక్రుడు - 10 స్థానముల యందు ఉండి; క్షీణ చంద్రుడు - రాహువుతో సంయోగ మంది యున్న... కాళ్ళు-చేతులను కోల్పో వచ్చును.

190] దశమము నందు - బుధ-శని-రాహువులు కలసి యున్నఎడల .. హస్తము లకు పోటు యుండ వచ్చును.

191] అష్టమము నందు - కుజ-శని-రాహువులు కలసి యున్న ఎడల... అంధ (కుష్ఠ) రోగము కలుగ వచ్చును.

192] అష్టమము నందు - చంద్ర-రాహువులు కలసి యున్నచో... మూర్ఛ వ్యాధి యుండ వచ్చును.

193] సప్తమము నందు - కుజ-రాహువుల కలసియున్న... భార్యకు - కుసుమ వ్యాధి పోక వచ్చును.

MOHANPUBLICATIONS.COM

194] లగ్నము నందు - బుధ-రాహువుల సంయోగము ఏర్పడచో... విషము ద్వారా మరణము కలుగ వచ్చును.

195] అంశ లగ్నము నందు - కేతువు యున్న... జాతకుడు - చోరు డగును.
196] ద్వితీయములో - రాహువు, తృతీయములో - శుక్రుడు యున్నచో... 31 లేదా 34 సంవత్సరముల మధ్య వయస్సులో వివాహము జరుగ వచ్చును.

197] అంశ చక్రములో - నవమము నందు కేతువు యున్నచో... ఆ జాతకుడు - జీవితాంతము... పర స్త్రీలతో రతిని కోరును.

198] "రాశి చక్రము నందు - నవమ స్థానములో ఏ రాశి కలదో... అంశ నవమము నందు - ఆ రాశి స్వస్థానములో కేతువు యున్న ఎడల... పై విధముగు ఫలితము ప్రాప్తించును" యని కొంత మంది పండితుల యభిప్రాయము!

199] ద్విస్వభావ రాశుల యందలి శుక్రుడు - కుజ-రాహువుల దృష్టి నంది యున్న... ప్రథమ కళత్రము మరణించి, ద్వితీయ వివాహము కాగలదు.

200] పంచమమునకు - శుభగ్రహ సంబంధ-వీక్షణములు లేనప్పుడు; 11వ స్థానము నందు - రాహువు యొక్కడే యున్న... ఈ రాహు దశ లోనే - కళత్రము మృతి నంద గలదు.

201] అంశ లగ్నములో - కేతువు వ్యయము నందున్న... మోక్షము సిద్ధించును.

202] 3 లేదా 6 లేదా ఏకాదశ స్థానము నందు - రాహువు యున్న ఎడల... జన్మారిష్టములు పరిహరించ బడ గలవు.



203] చంద్ర లగ్నము నుండి... పంచమ రాశిలో శని యుండగా; ఏ రాశియం దైననూ రవి-రాహువులు కలసి యున్నఎడల... జాతకుని 7 లేదా 19వ సంవత్సరములో తండ్రి మరణించును.

204] అంశచక్రము నందు - రవి-కేతువులు కలసి యున్న ఎడల... శివ భక్తులై, శైవారాధకులు కాగలరు.

205] అంశ చక్రము నందు - చంద్ర-కేతువులు కలసి యున్న ఎడల... గౌరీ ఉపాసనము ప్రాప్తించును.

206] అంశ చక్రము నందు - శుక్ర-కేతువులు కలసి యున్న ఎడల... శ్రీ లక్ష్మీ ఉపాసనము సిద్ధించ గలదు.

207] అంశ చక్రము నందు - కుజ-కేతువులు కలసి యున్నచో... సుబ్రహ్మణ్య ఆరాధనము కలుగును.

MOHANPUBLICATIONS.COM

208] పంచమ రాహువు - పాప గ్రహ సంబంధమును కలిగి యున్న... క్షుద్ర దేవతల నారాధించ గలడు.


209] అష్టమ స్థానము నందున్న రాహు-కేతువులు - దుష్ట శిక్షణను విధించు ఉద్యోగముల నీయ గలదు.

210] కారకాంశము నందున్న రాహువు వలన... ఆ జాతకుడు - ఆయుధముల వలనను, విష వైద్యము వలనను, చట్ట వ్యతిరేక కార్య-కలాపముల వలనను జీవించ గలడు.

211] నవమ స్థానము నందు - గురు-కేతువులు కలసి యున్న ఎడల... జ్ఞాన యోగము సిద్ధించ గలదు.

212] సర్వ గ్రహము లైన రాహు-కేతువుల వలననే... వైరాగ్యము, కైవల్యము వంటివి ప్రాప్తించ నగును.

అజ్ఞానినా మయా దోష నశేషాన్విహితాన్ హరే
క్షమస్వత్వం క్షమస్వత్వం శేష శైల శిఖామణే॥



## శ్రీ సుబ్రహ్మణ్య అష్టకము

హే స్వామి నాథ కరుణాకర దీన బంధో
శ్రీ పార్వతీ సుముఖ పంకజ పద్మ బంధో
శ్రీశాది దేవ గణ పూజిత పాద పద్మ
వల్లీ సనాథ మమ దేహి కరావలంబమ్॥

దేవాధి దేవ సుత దేవ గణాధి నాథ
దేవేంద్ర వంద్య మృదు పంకజ మంజు పాద
దేవర్షి నారద మునీంద్ర సుగీత కీర్తే॥ వల్లీ సనాథ...క॥లంబమ్॥

నిత్యాన్న దాన నిరతాఖిల రోగ హారిన్
తస్మాత్ ప్రదాన పరిపూరిత భక్త కామ
శృత్యాగమ ప్రణవ వాచ్య నిజ స్వరూప॥ వల్లీ సనాథ...క॥లంబమ్॥

క్రౌంచా సురేంద్ర మదఖండన శక్తి శూల
పాశాది శస్త్ర పరిమండిత దివ్య పాణే
శ్రీకుండలీశ ధృతతుండ శిఖీంద్ర వాహ॥ వల్లీ సనాథ...క॥లంబమ్॥

దేవాధి దేవ రథ మండల మధ్య వేద్య
దేవేంద్ర పీఠ నగరం ధృఢ చాప హస్తమ్
శూరం నిహత్య సుర కోటిభి రీడ్యమాన॥ వల్లీ సనాథ...క॥లంబమ్॥

హారాది రత్న మణి యుక్త కిరీట హార
కేయూర కుండల లస త్కవచాభి రామ
హే వీర తారక జయామర బృంద వంద్య॥ వల్లీ సనాథ...క॥లంబమ్॥

పంచాక్షరాది మను మన్త్రిత గాంగ తోయైః
పంచామృతైః ప్రముదితేంద్ర ముఖై ర్మునీంద్రైః
పట్టాభిషిక్త హరి యుక్త పరా సనాథ॥ వల్లీ సనాథ...క॥లంబమ్॥

శ్రీ కార్తికేయ కరుణామృత పూర్ణ దృష్ట్యా
కామాది రోగ కలుషీకృత దుష్ట చిత్తం
సిక్త్వాతు మా మవ కళాధర కాంత కన్త్యా॥ వల్లీ సనాథ...క॥లంబమ్॥

సుబ్రహ్మణ్యాష్టకం పుణ్యం యే పఠన్తి ద్విజోత్తమాః
తే సర్వే ముక్తి మాయాన్తి సుబ్రహ్మణ్య ప్రసాదతః
సుబ్రహ్మణ్యాష్టక మిదం ప్రాతరుత్థాయ యః పఠేత్
కోటి జన్మ కృతం పాపం తత్క్షణా దేవ నశ్యతి॥

MOHANPUBLICATIONS.COM